**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:03 | సంచిక:313 | ఆదివారం జూన్ 15 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## హైటెక్స్‌లో సినీ సందడి

» హైటెక్స్‌లో సినీ సందడి» అట్టహాసంగా గద్దర్ అవార్డుల వేడుక» తరలివచ్చిన తెలుగు తారా లోకం» అల్లు అర్జు, బాలకృష్ణలకు రేవంత్ అవార్డుల అందచేత





తెలంగాణ గద్దర్ అవార్డుల ప్రదానోత్సవం హైటెక్స్‌లో ఘనంగా మొదలైంది. దాదాపు దశాబ్దం తరవాత మళ్లీ సినిమా పండగ జరగడంతో సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తం అయ్యాయి. సీఎం రేవంత్‌రెడ్డితోపాటు– పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎఫ్‌డీసీ ఛైర్మన్, నిర్మాత దిల్‌రాజు, ఎఫ్‌డీసీ ఎండీ హరీశ్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకను ప్రారంభించారు.

2లో



## ఏపీ సీఎం చంద్రబాబుతో సినీ ప్రముఖుల సమావేశం వాయిదా

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో తెలుగు చిత్ర పరిశ్రమకు చెందిన సినీ ప్రముఖులు సమావేశం వాయిదా పడింది. తొలుత నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ఈనెల 15న సాయంత్రం 4 గంటలకు ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో ఈ సమావేశం జరగాల్సి ఉంది. అయితే.. షూటింగ్‌ల కారణంగా పలువురు ఇతర ప్రాంతాల్లో ఉండటం, ముఖ్యమైన పెద్దలు అందుబాటులో లేకపోవడంతో సమావేశం వాయిదా పడినట్టు సమాచారం.

## కూర్మ గ్రామంలో అగ్నిప్రమాదంపై అనుమానాలు

**ఆ కోణంలోనూ దర్యాప్తు చేపడతాం**
**అధికారులను ఆదేశించిన డిప్యూటి సిఎం పవన్**



2లో

# ద్వారకాతిరుమల ప్రభుత్వ భూములపై ఆక్రమణదారులు?

**జనసముద్రం న్యూస్, ఏలూరు జిల్లా ప్రతినిధి, జూన్ 15**
ఏలూరు జిల్లా, ద్వారకాతిరుమల, రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ప్రతిరోజు సగటున 15 వేల మంది సందర్శించే పర్యాటక ప్రాంతము మరియు మండల కేంద్రం అయినా ద్వారకాతిరుమల గ్రామంలో రెవెన్యూ శాఖ వారి కనుసన్నలో జరుగుతున్న భూ ఆక్రమణలు మరియు పట్టాలు, పొజిషన్ పత్రాలు ద్వారకా తిరుమల రెవిన్యూ అధికారులు పంపిణీ చేయడం జరుగుతుంది, గ్రామపంచాయతీ పరిధిలో సుమారు 350 ఎకరాల ప్రభుత్వ భూమి, పొలిమేర పుంతలు, వాగులు, చెరువులు, ప్రధాన రహదారులు మార్జిన్ స్థలాలు యావత్తు ఇక్కడ రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం వలన అన్యాక్రాంతమైనవి అని దీనికి తోడు పక్క గ్రామాల్లో ఇల్లు ఇళ్ల స్థలాలు కలిగి ఉన్న అనర్హుల కు వేరే గ్రామాల్లో ప్రభుత్వం ఇల్లు పొందిన లబ్ధిదారులకు, ద్వారకాతిరుమల గ్రామంలో ఇళ్ల స్థలాలు కేటాయించి స్థానిక రెవిన్యూ అధికారులు తమ ఇష్టాను రీతిలో ఎంజాయ్మెంట్ పత్రాలను మంజూరు చేయడం జరుగుతుందని, ఈ విధంగా పొరుగు గ్రామాల వారికి ఇక్కడ స్థలాలకు స్వాధీన పత్రాలను మంజూరు చేయడం జరుగుతుందని, ఈ విధంగా ద్వారకాతిరుమల గ్రామంలో జరుగుతున్న భూ అక్రమాలకు అరికట్టాలని ద్వారకాతిరుమల గ్రామానికి చెందిన స్థానికుడు ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త కేస్ నెంబర్ :కేస్ నెంబర్:311/2025/బి2/ఎల్ఓకే /6315/2025 వారిని ఆశ్రయించగా లోకాయుక్త వారు ద్వారకాతిరుమల ఆలయం ఒక ఆధ్యాత్మిక ప్రదేశం మరియు ఈ స్థలాన్ని చిన్న తిరుపతి అని కూడా పిలుస్తారు, ద్వారకాతిరుమల గ్రామంలో నీటి వనరులు మరియు ప్రభుత్వ భూముల లోకి జరిగిన ఆక్రమణ గురించి ఫిర్యాదుదారుడు ఆరోపణలు చేశాడు, ఆక్రమణల తొలగింపుకు కొన్ని చట్టపరమైన విధానాలు ఉన్నాయి, అందువల్ల ఈ ఫిర్యాదును ద్వారకాతిరుమలలోని ప్రభుత్వ మరియు ఎండోమెంట్ భూములను గుర్తించడానికి సర్వే చేయడానికి మరియు రక్షించడానికి ఒక విప్లవాత్మకమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ఆదేశిస్తూ జిల్లా కలెక్టర్ మరియు ఎండోమెంట్ అధికారికి పంపబడింది, ఆక్రమణల తొలగింపుకు చట్టపరమైన ప్రక్రియకు కట్టుబడి ఉండేలా చూసేందుకు ఒక వివరాణాత్మక



కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ఆదేశించారు, తిరిగి పొందిన భూములను ప్రజా వినియోగాలు, గ్రామ అభివృద్ధి మరియు ఫైలరిస్ సౌకర్యాలకు కేటాయించాలి, ఈ ఆదేశాలతో ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త వారు అతనికి ఆర్డర్ ఇవ్వడం జరిగింది,ఈ ఆర్డర్ విషయంలో ద్వారకాతిరుమల రెవిన్యూ అధికారులు మరియు ఉన్నతాధికారులు ఏమి చేస్తారో వేచి చూడాలి.

# సంపాదకీయం

## ఇజ్రాయెల్ బాధ్యతారాహిత్యం



గాజాలో నరమేధం కొనసాగిస్తూనే పశ్చిమాసియాలో ఇజ్రాయెల్ మరో కుంపటి రాజేసింది. ఎలాంటి కవ్వింపూ లేకుండానే శుక్రవారం ఇరాన్‌పై దాడులకు దిగి రాజధాని తెహ్రాన్‌తో సహా అనేకచోట్ల బాంబుల వర్షం కురిపించింది. 200 యుద్ధ విమానాలు ఏకబిగిన సాగించిన ఈ దాడుల్లో ఇరాన్ సైన్యంలో కీలక పాత్ర పోషిస్తున్న సైనిక దళాల చీఫ్, ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్స్ కమాండర్, ఇరాన్ ఎమర్జెన్సీ కమాండ్ చీఫ్‌ల ప్రాణాలు తీయటంతో పాటు అణు కార్యక్రమంలో చురుగ్గా ఉంటున్న ఆరుగురు శాస్త్రవేత్తలను హతమార్చింది. ఇరాన్ అణు స్థావరాలను కూడా లక్ష్యం చేసుకున్నట్టు సమాచారం. ఆ దేశంపై తమ యుద్ధం ఆగదని కూడా ఇజ్రాయెల్ ప్రకటించింది. ప్రతీకారంగా ఇరాన్ వంద డ్రోన్‌లతో సాగించిన దాడి పెద్దగా ఫలించిన వైనం కనబడట్లేదు. అమె రికా అధ్యక్ష ఎన్నికలప్పుడూ, అధికారం స్వీకరించాకా ట్రంప్ ఇరాన్‌తో అణు ఒప్పందం గురించి పదేపదే ప్రకటనలు చేశారు. కానీ ఇజ్రాయెల్ దుందుడుకు చర్య చూస్తుంటే ఆ ప్రకటనల్లోని నిజాయతీ ప్రశ్నార్థకమైంది. ఎందుకంటే అమెరికా లోపాయకారీ అనుమతి లేకుండా ఆ దేశం ఇలాంటి దాడులకు తెగించే అవకాశం లేదు.తాజా దాడుల్ని ఖండించకపోగా ఒప్పందం కోసం వస్తున్న అవకాశాలను ఇరాన్ కాలదన్నుకుంటున్నదని, ఇదే కొనసాగితే పరిస్థితి విషమం కావొచ్చని శుక్రవారం ఆ దేశాన్ని ట్రంప్ హెచ్చరించిన తీరు దిగ్భ్రాంతి కలిగిస్తుంది. నిజాయతీ ఉంటే అణు ఒప్పందంపై చర్చలు కొనసాగుతుండగా ఈ దాడులేమిటని ఇజ్రాయెల్‌ను నిలదీసి ఉండాలి. చర్చలే అణు ఒప్పందానికి సంబంధించినవైనప్పుడు ఇరాన్ అణు శాస్త్రవేత్తల్ని హత్య చేయటం నేరపూరితమని చెప్పివుండాలి. ఆ పని చేయకపోగా ఇజ్రాయెల్ దాడుల్లో తమ ప్రమేయం లేదని, కనుక పశ్చిమాసియాలోని అమెరికన్ స్థావరాలపై ప్రతీకార దాడులకు దిగొద్దని ఇరాన్‌ను హెచ్చరించింది.ఇరాన్‌తో అణు ఒప్పందం గురించి తన దూతల ద్వారా చర్చలు మొదలెట్టాక వాటిని భగ్నం చేసే చర్యకు పాల్పడవద్దని ఆ మధ్య ఇజ్రాయెల్‌కు ట్రంప్ సూచించారు. అయితే అమెరికా విధిస్తున్న షరతులు తమకు సమ్మతం కాదని మూడు రోజుల క్రితం ఇరాన్ ప్రకటించాక పరిస్థితి మారింది. వాస్తవానికి వచ్చే ఆదివారం అమెరికా-ఇరాన్‌ల మధ్య మరో దఫా చర్చలు జరగాల్సి ఉంది. తాజా దాడుల తర్వాత వాటిని నిలిపివేస్తున్నట్టు ఇరాన్ ప్రకటించింది.అణుబాంబు వైపుగా అడుగులేస్తున్నదని ఇరాన్‌పై ఆరోపణలు చేసేవారు ఏ కవ్వింపూ లేకుండానే ఇజ్రాయెల్ దాడులు చేయటాన్ని ఏ రకంగా సమర్థిస్తారు? ఈ దాడులకు 24 గంటల ముందు పశ్చిమాసియా దేశాల్లోని తమ సైనికాధికారుల కుటుంబాలు వెనక్కి వచ్చేయాలంటూ పిలుపునివ్వటం, ఇరాక్ నుంచి దౌత్య వేత్తల్ని కూడా వెనుదిరగమని అమెరికా చెప్పటం గమనార్హం. వాస్తవానికి గత కొన్ని నెలలుగా ఇజ్రాయెల్‌కు విమానాలూ, క్షిపణులూ, ఇతర ఆయుధాలు పంపిస్తూ తాజా దాడులకు అమెరికాయే పూర్వరంగాన్ని సిద్ధం చేసిందా అనే అనుమానం కలుగుతోంది.అసలే ప్రపంచం పలు సంక్షోభాలతో కొట్టుమిట్టాడుతోంది. కరోనా మహమ్మారి కాటేయటంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలన్నీ తీవ్రంగా దెబ్బతిని ఉన్నాయి. అయిదేళ్లు కావస్తున్నా ఏ దేశమూ పూర్తిగా కోలుకున్న దాఖలా కనబడటం లేదు. అంతక్రితమే 1991లో కువైట్‌పై ఇరాక్ సాగించిన యుద్ధం మొదలుకొని ఇరాన్, సౌదీ అరేబియాల మధ్య టర్కీ, సిరియాల మధ్య తీవ్ర ఘర్షణలు సాగాయి. ఉగ్రవాదాన్ని అంతమొందించే పేరిట ఇరాక్‌పై అమెరికా, పాశ్చాత్య దేశాలు కొనసాగించిన యుద్ధం, లిబియాలో కల్లోలం సృష్టించి గడాఫీని అంతం చేయటం వంటి పరిణామాల నుంచి పశ్చిమాసియా ఇంకా కోలుకోలేదు. అక్కడ చాలా దేశాల్లో సాయుధ ముఠాలు పరస్పరం తలపడు తున్నాయి. ఇజ్రాయెల్%-%పాలస్తీనా వైరం సరేసరి.ఉక్రెయిన్‌తో యుద్ధానికి దిగిన రష్యా బయట కొచ్చే మార్గం తెలియక కొట్టుమిట్టాడుతోంది. దాన్నుంచి సాయం అందే దారులు మూసుకు పోవటంతో సిరియా అధ్యక్షుడు బషర్ అల్ అసద్ మిలిటెంట్ల దాడుల తర్వాత దేశం విడిచి పరార య్యారు. ఇప్పుడక్కడ అమెరికా మద్దతుతో ఒకప్పటి అంతర్జాతీయ ఉగ్రవాది మహమ్మద్ అల్%-% షారా దేశాధ్యక్షుడయ్యాడు. సరిగ్గా నెలరోజుల క్రితం గల్ఫ్ సహకార మండలి (జీసీసీ) సదస్సుకెళ్లిన ట్రంప్ ఆయనపై పొగడ్తల వర్షం కురిపించారు.ఇలా పశ్చిమాసియా రకరకాల క్లేశాలతో ఇప్పటికీ నెత్తురోడుతూ ఉండగా దాన్ని మరింత ఊబిలోకి నెట్టేలా తాజా పరిణామాలున్నాయి. ఇరాన్‌పై దాడి జరిగితే తాము మౌనంగా ఉండ బోమని ఆ మధ్య రష్యా అధ్యక్షుడు పుతిన్ హెచ్చరించారు. అదే జరిగితే ఇజ్రాయెల్ తరఫున అమెరికా నేరుగా రంగంలోకి దిగుతుంది. సారాంశంలో ఇజ్రాయెల్ దుందుడుకు చేష్టలు, అమెరికా గుడ్లప్పగించి చూడటం ఒక్క పశ్చిమాసియాను మాత్రమే కాదు... ప్రపంచాన్నే యుద్ధం అంచుల్లోకి నెడుతున్నాయి.తాను అధికారంలోకొచ్చాక ఇరాన్‌తో 46 ఏళ్లుగా కొనసాగుతున్న వైరానికి స్వస్తి పలుకుతానని, ప్రపంచంలో ఏ మూలనా అమెరికా సైన్యం ఉండాల్సిన అవసరం లేకుండా చేస్తానని అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో చెప్పిన మాటలు ట్రంప్ మరిచారా? ఈ యుద్ధం కొనసాగితే తక్షణం హార్మూజ్ జలసంధి మూతబడి ప్రపంచ దేశాలకు పోయే 25 శాతం ముడిచమురు, సహజ వాయు రవాణా నిలిచిపోతుంది.పర్యవసానంగా అంతంతమాత్రంగా ఉన్న ఆర్థిక వ్యవస్థలుమరింత కుంగుతాయి. ఇక అమెరికా, రష్యా, చైనాలు నేరుగా దిగితే జరిగే పరిణామాలు ఊహకందని ఉత్పాతాన్ని సృష్టిస్తాయి. అగ్రరాజ్యాలు... ముఖ్యంగా అమెరికా తమ మూర?త్వాన్ని విడనాడి ఇజ్రాయెల్‌ను దారికి తేవాలి. లేనట్టయితే భవిష్యత్తరాలు క్షమించవు.

# హైటెక్స్‌లో సినీ సందడి

సినీ ప్రముఖులు బాలకృష్ణ, అల్లు అర్జున్, విజయ్ దేవరకొండ, నాగ్ అశ్విన్, సుకుమార్, మణితర్నం, సుహాసిని తదితరులు సందడి చేశారు. పలువురు విజేతలకు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి అవార్డులు అందజేశారు. ఉత్తమ హీరో అవార్డును పుష్పకు గాను హీరో అల్లు అర్జున్‌కు సిఎం రేవంత్ రెడ్డి అందించారు. మెమెంటోతో పాటు నగదు పరుస్కారం అందచేశారు. అలాగే బాలకృష్ణకు ఎన్టీఆర్ మెమోరియల్ అవార్డును అందచేశారు. ఈ సదర్భంగా అవార్టును అందించినందుకు అల్లు అర్జున, బాలకృష్ణలు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పరంపర కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి సినీ ,రాజకీయ ప్రముఖులు భారీగా తరలి వచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి చీఫ్ గెస్ట్ గా హాజరయ్యారు. నేషనల్ అవార్డ్ విన్నార్ , 2024 పుష్ప 2కి బెస్ట్ యాక్టర్ గద్దర్ అవార్డ్ విన్నర్ అల్లు అర్జున్ కూడా అటెండ్ అయ్యారు. ఫంక్షన్ లోకి వస్తుండగా మీడియాతో అల్లు అర్జున్ పుష్ప స్టైల్ లో తగ్గేదేలే అంటూ సింబాలిక్ గా చూపించాడు. హీరోలు అల్లు అర్జున్, బాలకృష్ణ, విజయ్ దేవరకొండ, నిర్మాతలు దిల్ రాజ్, అల్లు అరవింద్, సీనియర్ హీరోయిన్స్ సుహాసినీ, జయసుధ, జయప్రద, సింగర్ సునీత, మంగ్లీ.,దర్శకులు రాజమౌళి, సుకుమార్, మురళీ మోహన్, కీరవాణి, సింగర్ రేవంత్ తదితరులు హాజరయ్యారు. ఈ వేడుక ప్రారంభమైన కొద్ది సేపటికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి, హీరో అల్లు అర్జున్ హాగ్ చేసుకోవడం ఈ కార్యక్రమంలో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. తమన్ మ్యూజిక్ షో, స్పెషల్ డాన్స్‌లు ఆకట్టుకున్నాయి. దేశ వ్యాప్తంగా తగ్గేదేలే డైలాగ్ ఎంత ఫేమస్ ప్రత్యేక చెప్పాల్సిన పనిలేదు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి తెలుగు చలనచిత్ర పరిశ్రమకు తెలంగాణ ప్రభుత్వం అవార్డులు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నంది అవార్డులు ఇవ్వగా 2014 నుంచి ఆ ప్రక్రియ ఆగిపోయింది. మళ్లీ 10 ఏండ్ల తర్వాత ఇప్పుడు గద్దర్ అవార్డ్స్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పురస్కారాలను అందిస్తోంది.2014 నుంచి 2024 వరకు అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన సినిమాలకు, నటు-లు, దర్శకులు, టెక్నిషియన్లకు ప్రభుత్వం అవార్డులను ప్రకటించిన సంగతి తెలిసిందే.. సీఎం రేవంత్ రెడ్డి ఉత్తమ నటీనటులకు అవార్డులు ప్రదానం చేసారు.

## హరీశ్‌రావు వాదనలు నిరాధారం.. తప్పుదారి పట్టించేలా ఉన్నాయి: మంత్రి ఉత్తమ్



హైదరాబాద్: ఏపీ ప్రభుత్వం నిర్మించతలపెట్టిన గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయంలో తెలంగాణ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన ఆరోపణలను మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తోసిపుచ్చారు. "గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై నిర్ణయాత్మకంగా వ్యవహరిస్తున్నాం. జనవరి 22న కేంద్ర జలశక్తి, ఆర్థికశాఖ మంత్రులకు లేఖ రాశాను. ఆ ప్రాజెక్టుపై అభ్యంతరాలు తెలిపాను. బనకచర్ల ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ మౌనం వహించలేదు. చట్టపరంగా ముందుకెళ్తున్నాం. హరీశ్‌రావు వాదనలు నిరాధారం, తప్పుదారి పట్టించేలా ఉన్నాయి. నదీ జలాల హక్కులపై తెలంగాణకు నష్టం చేసింది బీఆర్ఎస్సే. కృష్ణానది వాటాను కేవలం 299 టీఎంసీలకే పరిమితం చేశారు. బీఆర్ఎస్ హయాంలోనే ముచ్చుమర్రి, మాల్యాల నుంచి నీటిని తరలించారు. రాయలసీమ ఎత్తిపోతలపై అపెక్స్ కౌన్సిల్‌ను మీరెందుకు సంప్రదించలేదు. ఏపీ..రోజూ 3 టీఎంసీలు మళ్లిస్తోంటే కేసీఆర్ చోద్యం చూశారు. జగన్, కేసీఆర్ మధ్య అవగాహనతోనే తెలంగాణ నీటిని ఏపీకి దోచిపెట్టారు" అని

## కూర్మ గ్రామంలో అగ్నిప్రమాదంపై అనుమానాలు

మొదటిపేజీ తరువాయి

- కూర్మ గ్రామం ఆధునిక హంగులు లేకుండా ఆధ్యాత్మిక చింతనతో జీవించే గ్రామమని పవన్ కల్యాణ్ తెలిపారు.
- సనాతన ధార్మిక జీవనం కోసం ఇస్కాన్ ఆధ్వర్యంలో ఈ గ్రామం ఏర్పాటైందని, ఇక్కడ ప్రజలు యాంత్రిక జీవన విధానాలకు భిన్నంగా మట్టి ఇళ్లలో నివసిస్తున్నారని ఆయన వివరించారు.

శ్రీకాకుళం జిల్లా కూర్మ గ్రామంలో అగ్నిప్రమాద ఘటనపై అనుమానాలు వ్యక్తమవుతున్న తరుణంలో ఆ కోణంలోనూ దర్యాప్తు చేపట్టాలని డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ ఆదేశించారు. ప్రమాద ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. ఆధునిక హంగులు లేకుండా ఆధ్యాత్మిక చింతనతో జీవించేలా తీర్చిదిద్దుకున్న కూర్మ గ్రామం అగ్నికి ఆహుతి కావడం దురదృష్ట కరమన్నారు. అగ్నిప్రమాదంపై పోలీసులు లోతుగా విచారణ చేయాలని సంబంధిత యంత్రాంగానికి సూచనలు చేసినట్లు తెలిపారు. ఈ ఘటనపై అనుమానాలు వ్యక్తమవుతున్న తరుణంలో ఆ కోణంలోనూ దర్యాప్తు చేపట్టాలని ఆదేశించారు. కూర్మ గ్రామంలో ప్రస్తుత పరిస్థితిపై జిల్లా అధికారులతో మాట్లాడి, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. సనాతన ధార్మిక జీవనం కోసం ఇస్కాన్ ఆధ్వర్యంలో ఈ గ్రామం ఏర్పాటైందని తెలిపారు. కూర్మ గ్రామవాసులు యాంత్రిక జీవన విధానాలకు భిన్నంగా మట్టి ఇళ్లల్లో ఉంటూ ప్రకృతి వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నారన్నారు. వేద విద్యను అభ్యసించే చిన్నారులు సంస్కృతం, తెలుగు, హిందీ, ఆంగ్లం అనర్గళంగా మాట్లాడుతూ ఉంటారని అన్నారు. వర్తమాన కాలంలో విశిష్టంగా ఉన్న ఈ గ్రామం పునరుద్ధరణపై దృష్టి సారించాలని డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఇటీవల కూర్మ గ్రామంలోని ఆధ్మాత్మిక ప్రసంగాలు చేసే రాధాకృష్ణ మందిరంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో భక్తులు భయంతో పరుగులు తీశారు. ఈ ఘటనలో విలువైన గ్రంథాలు, పుస్తకాలు అగ్నికి ఆహుతయ్యాయి. దాదాపు రూ.50 లక్షల మేర ఆస్తినష్టం వాటిల్లినట్లు అంచనా. వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. క్లూస్ టీం రంగంలోకి దిగి పలు ఆధారాలను సేకరించాయి. గతంలోనూ దుండగులు ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడ్డారని నిర్వాహకులు తెలిపారు.

# జీ-7 సదస్సుకు హాజరుకానున్న ప్రధాని

**కెనడా జరగనున్న జీ-7 సదస్సుకు ప్రధాని హాజరుకానున్నారు.**

**ఆ తరువాత సైప్రస్, క్రొయేషియా దేశాల్లోనూ ఆయన పర్యటించనున్నారు.**



- కెనడా ప్రధాని మార్క్ కార్నీ ఆహ్వానం మేరకు కననాస్కిస్‌లో జీ-7 సదస్సుకు హాజరు.
- వరుసగా ఆరోసారి జీ-7 సదస్సులో మోదీ పాల్గొనడం.
- జీ-7 దేశాధినేతలు, అంతర్జాతీయ సంస్థల అధిపతులతో సమావేశం.
- ఇంధన భద్రత, అంతర్జాతీయ సమస్యలు, సాంకేతికత, ఆవిష్కరణలు, ముఖ్యంగా AI, క్వాంటమ్ సంబంధిత అంశాలపై చర్చలు.

దిల్లీ: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. సైప్రస్, కెనడా, క్రొయేషియా దేశాలలో ఐదురోజులపాటు పర్యటించనున్నారని కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ శనివారం అధికారికంగా వెల్లడించింది.

సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడోలైడ్స్ ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ ఆ దేశంలో జూన్ 15-16 తేదీల్లో పర్యటించనున్నారు. దాదాపు రెండు దశాబ్దాల తరువాత అక్కడ పర్యటించనున్న మొదటి భారత ప్రధాని మోదీనే. పర్యటనలో భాగంగా సైప్రస్ అధ్యక్షుడితో ఆయన చర్చలు జరపనున్నారు. దీనితోపాటు వ్యాపారవేత్తలను ఉద్దేశించి కీలక ప్రసంగం చేయనున్నారు. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింతగా పెంచుకోవడం, మధ్యధరా ప్రాంతంతో భారత్ సంబంధాల బలోపేతం, యూరోపియన్ యూనియన్‌లతో సంబంధాలను మరింత పటిష్టం చేసే విధంగా ఇరు దేశాల మధ్య ఒప్పందాలు జరగనున్నాయి.

అక్కడి నుంచి ప్రధాని మోదీ నేరుగా కెనడాకు వెళ్తారు. ఆ దేశ ప్రధాని మార్క్ కార్నీ ఆహ్వానం మేరకు జూన్ 16-17న కననాస్కిస్‌లో జరగనున్న జీ-7 సదస్సుకు హాజరుకానున్నారు. ఈ సదస్సులో ప్రధాని మోదీ పాల్గొనడం వరుసగా ఆరోసారి. ఇందులో భాగంగా జీ-7 దేశాధినేతలతో సమావేశం కానున్నారు. జీ-7 దేశాలలోని అంతర్జాతీయ సంస్థల అధిపతులతో ఇంధన భద్రత, కీలక అంతర్జాతీయ సమస్యలు, సాంకేతికత, ఆవిష్కరణలు, ముఖ్యంగా ఏఐతో అనుసంధానం, క్వాంటమ్ సంబంధిత అంశాల గురించి చర్చలు జరపనున్నారు.

తిరుగు ప్రయాణంలో భాగంగా జూన్ 18న మోదీ ఐరోపాలోని క్రొయేషియాకు వెళ్లనున్నారు. ఆ దేశంలో భారత ప్రధాని పర్యటించడం ఇదే తొలిసారి.

# సమాజ నిర్మాణంలో చదువు వెన్నెముకలాంటిది.

- మనిషి మనుగడ మారుతున్న కాలానికి అనుగుణంగామార్చు కోవాలి.
- గుత్తా సుఖేందర్ రెడ్డి





**జనసముద్రం న్యూస్ మహేశ్వరం, ప్రతినిధి (జూన్14)**
మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థుల అభిరుచిని గుర్తించి' వారిని ప్రోత్సహించాలని బలవంతపు చదువులు విద్యార్థుల పై ఒత్తిడిని పెంచు తాయని తెలంగాణ శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. శనివారం తుక్కు గూడ మున్సిపల్ కేంద్రంలో, మెదక్ పార్లమెంట్ సభ్యుడు ఎం. రఘునందన్ రావు, శాసన మండలి సభ్యుడు. బి దయానంద్ గుప్తా గుప్తాతో కలిసి శ్లోకా ఇంటర్నేషన్ స్కూల్ ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మధ్య తరగతి విద్యార్థులకు కూడా అతి తక్కు వ ఖర్చు తో కార్పోరేట్ స్థాయిలో విద్యను అందించాలని పాఠశాల యాజమాన్యం దృష్టికి తెచ్చారు. సమాజ నిర్మాణం ఒక చదువు వెన్నెముక లాంటిదని, రాష్ట్రప్రభుత్వం గ్రామీణ ప్రాంత విద్యార్థుల కొరకు 25 ఎకరాలలో రెండు వందల కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు నెలకొల్పి నిరుపేద విద్యార్థులకు కార్పోరేట్ స్థాయి ప్రోత్స హిస్తుందని గుర్తు చేశారు. ఉపాధ్యాయులు ఉన్నత లక్ష్యంతో విద్యార్థులను తీర్చి దిద్దాలని పిలుపునిచ్చారు. పార్లమెంట్ సభ్యుడు రఘునందన్ రావు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యరంగం ద్వారా సమాజాభివృద్ధికి కృషి చేయాలని దేశ చరిత్ర సంస్కృతిని శ్లోకా స్కూల్ చాటిచెప్పాలని సూచించారు. మనిషి మనుగడ మారుతున్న కాలాన్ని బట్టి విద్యార్థులు అభిరుచులను గుర్తించి వారి తల్లి దండ్రులు ప్రోత్సహించా లని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సంస్కృతి ఉపాసకులు దైవజ్ఞా శర్మ. మాజీ శాసన సభ్యులు. కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. పి.సి.సి. ప్రధాన కారదర్శులు. ఉప్పల శ్రీనివాస్ గుప్తా , బిజెపి మహేశ్వరం నియోజక వర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్, కాంగ్రెస్ నాయకులు ఏనుగు జంగారెడ్డి, దెప భాస్కర్ రెడ్డి.. శ్లోకా స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్, సంగమేశ్వర గుప్తా . చైర్మన్ బిట్ల శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ తేలుకుంట్ల శ్రీనివాస్ రెడ్డి ఎగ్జికూటివ్ డైరెక్టర్. మనీష్ తోపాటు వివిధ పార్టీల నాయకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సర్జికల్ షాప్ ను ప్రారంభించిన జువ్వాడి నర్సింగరావు మానాల మోహన్ రెడ్డి.







**( జనసముద్రం న్యూస్. జిల్లా స్టాఫ్ రిపోర్టర్ )**
జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణ జాన్సీ రోడ్డు లో కొత్తపల్లి రంజిత్ నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ రాజరాజేశ్వరి నూతన మెడికల్ అండ్ సర్జికల్ షాప్ ను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తెలంగాణ కోపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి తో కలిసి శనివారం ప్రారంభించారు సందర్భంగా నిర్వాహకులు జువ్వాడి నర్సింగరావు మానాల మోహన్ రెడ్డి లను శాలువాతో సన్మానించారు కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తెలంగాణ కోఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.15) జనసముద్రం న్యూస్**
బీబీనగర్ మండలం రాఘవాపురం గ్రామానికి చెందిన కోర్ని పెద్ద బస్వయ్య అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది.నిరుపేదైనా మృతుడి కుటుంబానికి తమ వంతు సహాయంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్ రూ. 5,000/-,మాజీ వార్డ్ సభ్యులు సిద్దగోని శ్రీకాంత్ గౌడ్ రూ. 2,000/- రూపాయలు మృతుడి తండ్రి కోర్ని పెద్ద మైసయ్యకి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రక్తని కృష్ణ,అంబటి చంద్రయ్య,సిద్దగోని శ్రీకాంత్ గౌడ్,తొర్పునూరి రవి,మేకల కుమార్ స్వామి,మేకల మల్లేష్,కోర్ని బస్వయ్య,కోర్ని జంగయ్య,కోర్ని బిక్షపతి,కోర్ని చంద్రయ్య,కోర్ని రమేష్,కోర్ని పాండు,కోర్ని పెద్ద మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# శనిగపురంలో వనభోజనాలు,వేట వేంకటేశ్వరునికి మొక్కులు చెల్లింపు.



**మహాబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 14**
మహాబూబబాద్ పట్టణ పరిధిలో వేంకటేశ్వరస్వామి గుట్ట, శనిగపురం గ్రామంలో ఊరంతా వనబోజనాలకు తరలివెళ్లారు. వేట వెంకటేశ్వరునిగా ప్రసిద్ధి చెందిన స్వామివారికి మొక్కులు చెల్లించుకొని తమ భక్తిప్రవత్తులు చాటుకున్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శంతన్ రామరాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ శ్రీదేవి భూదేవి సతీసమేతంగా స్వామివారు గుట్టపై వెలిశారన్నారు. ప్రతియేటా మృగశిరకార్తె మొదటి లేక రెండో శనివారం గ్రామస్తులంతా కలిసి వనబోజన మహోత్సవం అంగరంగవైభవంగా నిర్వహిస్తారన్నాడు. భక్తుల కొంగుబంగారంగా కోరిన కోర్కెలు తీర్చే దైవంగా మానుకోట ప్రజలు కొలుస్తారని అన్నాడు. తొలకరిజల్లులు కురిసే శుభ సందర్భంలో కులమతాలకు అతీతంగా గ్రామ ప్రజలంతా కలిసికట్టుగా స్వామి వారిని దర్శించుకుంటారని అన్నాడు. గుట్టపై సహజసిద్ధంగా వెలసిన కోనేరు ఎంతటి కరువుకాటకాలు వచ్చినా నీరు నిలిచి ఉంటుందని ఇదంతా స్వామివారి మహిమగా పేర్కొన్నాడు. గ్రామ ప్రజలే కాకుండా చుట్టుప్రక్కల జిల్లాలనుండి కూడా భక్తులు హాజరవుతారని అన్నాడు. ఇంకా ఈకార్యక్రమంలో మానుకోట ధర్మసమాజ్ బాద్యులు ధార ఇందు భారతి, సీనియర్ జర్నలిస్టులు మహ్మద్ సుభాని, గొర్రె చిట్టిబాబు, చిర్రగోని ఉదయ్ ధీర్, సాగర్ రామరాజు, గ్రామస్తులు వేల్పుల లక్ష్మణ్, గుగులోత్ రాములు నాయక్, ఉపేందర్ రామరాజు, ధరంసోత్ నారాయణ్ సింగ్, గంగాధరి బాలరాజు, చుక్క శ్రీనివాస్, తోట వెంకన్న, తోట సురేష్, అల్వాల లాలయ్య, కోలా సత్యం, వేల్పుల శోభన్ బాబు, కొండి సాయికిరణ్ నేత, మోహనచారి, కూన బుచ్చయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకట్రావుపల్లి ప్రీమియర్ లీగ్ విజేత : వెంకీ వారియర్స్





**జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం జూన్ 15 మెదక్ జిల్లా**
చిన్న శంకరంపేట మండలంలో మూడు రోజులుగా సాగిన వెంకట్రావుపల్లి ప్రీమియర్ లీగ్ తుది పోరులో వెంకీ వారియర్స్, ఎస్ఏఎల్ కింగ్స్ తలపడగా వెంకీ వారియర్స్ జట్టు విజయం సాధించింది. వెంకీ వారియర్స్ కెప్టెన్ వెంకటస్వామి మాట్లాడుతూ ఈ విజయం మా టీమ్ యొక్క సమిష్టి కృషి అన్నారు. అలాగే ఈ విజయం మాకుఎంతో ఉత్సాహాన్ని ఇచ్చిందని తెలుపుతూ మా గ్రామంలో ఈ లీగ్ ప్రతీ ఏటా నిర్వహించుకుంటూ ఆటలలో గ్రామ యువకులను ప్రోత్సహిస్తామని తెలిపారు.

# బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారికి ఏసీబి నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండించిన బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



**జన సముద్రం దేవరకొండ. జూన్ 15**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు గారికి ఏసీబీ మరోసారి నోటీసులు ఇవ్వడాన్ని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ తీవ్రంగా ఖండించారు. ఏసీబీ అధికారులు గతంలో ఒకసారి కేటీఆర్ గారిని సుదీర్ఘంగా విచారించి ఏమీ తేల్చలేకపోయిన సందర్భాన్ని ఆయన గుర్తు చేశారు. ఫార్ములా-ఈ రేస్ సజావుగా సాగిందని, ఇందులో ఎలాంటి అక్రమాలు జరుగకున్నా, ఎటువంటి అవినీతి చోటుచేసుకోకున్నా కేటీఆర్ గారినివిచారించడం చట్ట వ్యతిరేకమని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చాక హామీలను అమలుచేయలేక ప్రజల దృష్టి మళ్లించేందుకు ఇటువంటి కుయుక్తులు పన్నుతున్నదని వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో ఫార్ములా-ఈ రేస్ నిర్వహించడం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో నగరానికి ప్రత్యేక పేరు ఖ్యాతి లభించి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు రావడానికి దోహదపడిందని ఆయన గుర్తు చేశారు. బీఆర్ఎస్ నాయకులు, ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నించే వారిపై అధికార పక్షం అక్రమ కేసులు బనాయిస్తూ,కక్షపూరిత రాజకీయాలకు పాల్పడడాన్ని ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని ఆయన చెప్పారు.ఇటువంటి కుట్రలు, కుయుక్తులకు బీఆర్ఎస్ నాయకులు,శ్రేణులు ఎట్టి పరిస్థితుల్లోనూ భయపడబోరని ఆయన స్పష్టం చేశారు.

# దళితరత్న అవార్డు అందుకున్న దర్శనం బొబ్బిలి



**యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.15) జనసముద్రం న్యూస్ బీబీనగర్:-**
తెలంగాణ రాష్ట్ర (ఎస్సీ) ఐక్యవేదిక సంఘం ఉపకులల అధ్యక్షులు చింతల రాజలింగం,ఇటిక.రాజు (వర్కింగ్ చైర్మన్) ల చేతుల మీదుగా దళితరత్న అవార్డు అందుకున్న యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం రహీంఖాన్ గూడ గ్రామానికి చెందిన దర్శనం బొబ్బిలి.ఈ సందర్భంగా దర్శనం బొబ్బిలి మాట్లాడుతూ తన జాతి యొక్క అభ్యున్నతకు కృషి చేస్తున్నందుకుగాను ఈ అవార్డు ఇవ్వడం జరిగిందని,ఈ దళితరత్న అవార్డు వలన నా పైన మరింత బాధ్యత పెరిగిందని తెలుపుతూ పైన కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# హెూటల్ శ్రీ వందన గ్రాండ్ ప్రారంభోత్సవం

- పాల్గొన్న టీజేయు జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ బాబా



**యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.15) జనసముద్రం న్యూస్**
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన హెూటల్ శ్రీ వందన గ్రాండ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా.అనంతరం హెూటల్ యాజమాన్యం పాటి మహిపాల్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీజేయు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకన్న,కార్యవర్గ సభ్యులు అశోక్,శ్రీనివాస్,సత్యం తదితరులు పాల్గొన్నారు.

# బస్ పాస్ ధరల పెంపుదల నిర్ణయాన్ని వ్యతిరేకించండి. విద్యార్థులకు ఉచిత బస్ పాసులు సౌకర్యం కల్పించండి. పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోనగిరి మధు డిమాండ్.



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జూన్ 14**
మహబూబాబాద్ జిల్లా లో పి డి ఎస్ యు ఆధ్వర్యంలో పెంచిన బస్ చార్జీలను తగ్గించాలని విద్యార్థులకు ఉచితంగా బస్సు పాసులు ఇవ్వాలని మహబూబాబాద్ డిపో సూపరిండెంట్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోనగిరి మధు జిల్లా అధ్యక్షుడు మాదారపు నాగరాజు మాట్లాడుతూలి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా పాలన అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలపై విద్యార్థులపై పెంచిన బస్ పాస్ ధరలను వెనక్కి తీసుకుని, విద్యార్థులకు ఉచిత బస్ పాసులను అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న బస్ పాస్ చార్జీల పెంపు నిర్ణయం ద్వారా విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తనున్నాయి. ఈనెల 12 నుంచి పాఠశాలలు మరియు కళాశాలలు రీఓపెన్ అయిన సందర్భంగా బస్ పాస్ చార్జీలు పెంచి విద్యార్థులను తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురి చేసేలా వ్యవహరిస్తున్నాదని మండిపడ్డారు. హైదరాబాద్ లాంటి మెట్రో నగరంలో విద్యార్థులకు సాధారణ నెల పాస్ రూ.400 రూపాయలు ఉంటే దానిని రూ.600 రూపాయలుగా పెంచారు మరియు మూడు నెలల పాస్ రూ.1200 రూపాయల నుండి రూ.1800 రూపాయలకు పెంచడం అంటే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 11 లక్షల విద్యార్థులపై అదనపు భారాన్ని మోపడమే నగరాలలో ఉదయం, సాయంత్రం రద్దీ ఎక్కువగా ఉండటం వల్ల తలెత్తుతున్న ఇబ్బందుల్ని అధిగమించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెప్పడం సిగ్గుచేటు అన్నారు. బస్సులను పెంచమంటే బస్ చార్జీలు పెంచడం ప్రభుత్వ నీతిమాలిన చర్యకు నిదర్శనం అన్నారు. వెంటనే పెంచిన అన్ని రకాల చార్జీలను తగ్గించాలని తెలంగాణ రాష్ట్రంలో ప్రతి విద్యార్థికి ఉచిత బస్ ప్రయాణం కల్పించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో పి డి ఎస్ యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని వారు కాంగ్రెస్ ప్రభుత్వంని హెచ్చరించారు... ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మాదారపు నాగరాజు, జిల్లా కోశాధికారి మునగాల మహేష్ జిల్లా నాయకులు యువరాజ్ మహేష్ దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్కను సన్మానించిన ఇచ్చోడ మండల అధ్యక్షుడు నారాయణ రెడ్డి



**ఖానాపూర్ నియోజకవర్గం, జున్ 15, (జన సముద్రం న్యూస్) ఉట్నూర్:-**
టీపీసీసీ ఉపాధ్యక్షురాలిగా నూతనంగా నియమితులైన ఆత్రం సుగుణక్కను కాంగ్రెస్ పార్టీ ఇచ్చోడ మండల అధ్యక్షుడు నారాయణ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం ఉట్నూర్ మండల కేంద్రంలోని సుగుణక్క నివాసంలో పలువురు మండల కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు సుగుణక్కకు స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతనికి కలిసి కట్టుగా పని చేయాలని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచెయ్యాలని సుగుణక్క వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఓవర్ ఇండియాలో తెలంగాణ పేరు నిలిపిన నల్లగొండ నీట్ విద్యార్థి...



**జన సముద్రం నల్గొండ జూన్ 15**
నేటి ఫలితాల్లో 2833 వ ర్యాంకు సాధించిన నల్లగొండ వాసి మహమ్మద్ ఫర్హాన్ నేడు విడుదలైన నీట్ పరీక్షల్లో 99.67 పర్సంటేజ్ తో జాతీయస్థాయిలో మార్కులు దాదాపు 21 లక్షల మంది రాసిన పరీక్షల్లో సత్తా చాటిన నిరుపేద కుటుంబానికి చెందిన ఫర్హాన్ జాతీయస్థాయిలో సత్తా చాటిన అబ్బాయికి ప్రముఖుల అభినందనలు తెలిపారు ఆనందోత్సవంలో తల్లిదండ్రులు మరియు కుటుంబ సభ్యులు...

# శ్రీ వందన గ్రాండ్ ఫ్యామిలీ మల్టీ రెస్టారెంట్ ప్రారంభించిన మాజీ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గ్రంథాలయ చైర్మన్ ఆవేజ్ చిస్తి

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**

శ్రీ వందన ఫ్యామిలీ గ్రాండ్ రెస్టారెంట్ ప్యూర్ వెజ్ నాన్ వెజ్ హొటల్ రంగంలో వినియోగదారుల నుండి ప్రత్యేక గుర్తింపు పొందిన శ్రీ వందన హొటల్స్ గ్రూప్స్ హొటల్స్ రంగంలో 12 సంవత్సరాల అనుభవం కలిగిన సారథ్యంలో శ్రీ వందన యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జిల్లా కోర్టు ఎదురుగా తన రెండో బ్రాంచిన శనివారం శ్రీ వందన ఫ్యామిలీ రెస్టారెంట్ ను మాజీ ప్రభుత్వ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి హొటల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వివేర వెంకటరెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆవేశ్ చిస్తి హొటల్ మేనేజింగ్ డైరెక్టర్ పాటి మహిపాల్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ



ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ తు విశాలమైన హొటల్ రుచికరమైన ఎన్నో రకాల వంటలు చైనీస్ రాజస్థాన్ నార్త్ సౌత్ ఇండియన్ వంటలు చికెన్ మటన్ ఫాలోవ తలకాయ పాయ వెజ్ బిర్యానీ మటన్ బిర్యానీ ఫ్రాన్స్ సీ ఫుడ్ అన్ని రకాల రుచికరమైన వంటలతో అందిస్తున్నారు వినియోగదారులకు నాణ్యత ప్రమాణాలను



పాటించి లావాపేక్ష లేకుండా సేవా దృక్పథంతో సేవలందించాలని హొటల్ రంగంలో శ్రీ వందన యాదాద్రి భువనగిరి జిల్లా కు మంచి గుర్తింపు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు రామకృష్ణారెడ్డి ఎస్ నరేందర్ రెడ్డి బేర్రగాని రాజు గౌడ్ శివకుమార్ రమేష్ సాయి సరోజి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

- **ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూన్.15) జనసముద్రం న్యూస్**



ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ డివిజన్ పరిధిలోని బ్రమ్మపూరి,మీన నగర్ కాలనీలో 21 లక్షల రూపాయల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు స్థానిక కార్పొరేటర్ దేవేందర్ రెడ్డితో కలిసి శనివారం శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని పార్టీలకు అతీతంగా ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ నీటి సమస్యలు కాసాల గ్రామ ప్రజలు అవస్థలు

**జనసముద్రం న్యూస్ ,జూన్ 15,సంగారెడ్డి జిల్లా, హత్నూర మండలం:**



సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని కాసాల గ్రామంలో మిషన్ భగీరథ పథకం ద్వారా నీటి సరఫరా సక్రమంగా జరగక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్ని చోట్ల పైప్ లైన్ల లోపాల వల్ల నీరు రోడ్లపైకి వరదలా వచ్చి వృథాగా పోతున్నదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా తీసిన ఫొటోలో, తాగునీటి పైప్ లీకేజ్ కారణంగా నీరు రోడ్డు మీదికి వచ్చి ఎడారి మార్గాన్ని జల్లెడ చేస్తున్న దృశ్యం కనిపిస్తోంది. మరోవైపు, ప్రజలకు తమ అవసరాలకు సరిపడా నీరు అందక తినే నీటికి వెతకాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. గ్రామస్తులు పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా, ఇప్పటివరకు ఎలాంటి స్థిర పరిష్కారం లేకపోవడం బాధాకరమని వారు అంటున్నారు. తక్షణమే స్పందించి మిషన్ భగీరథ నీటి సరఫరాను పునరుద్ధరించాలనే డిమాండ్ చేస్తున్నారు.

# సోనాపూర్ గ్రామంలో విద్యుత్ షాక్ తో ఆవు మృతి

- **ముందస్తుగా విద్యుత్ ట్రాన్స్ఫార్మా వల్ల ప్రమాదానికి కారణాలు విద్యుత్ అధికారులు తెలుపకపోకపోవడం వల్లనే ప్రమాదం**
- **నియోజకవర్గం జన్నారం మండలంలోని ప్రతి ట్రాన్స్ పార్మ చుట్టూ కంచె ఏర్పాటు చేసే విధంగా విద్యుత్ అధికారులు యజమానికి తెలపాలి**
- **విద్యుత్ వైర్ల వలన పొలాలలో గ్రామాలలో ప్రమాదం జరగకుండా విద్యుత్ అధికారులు చూడాలి**



**ఖానాపూర్ నియోజకవర్గం జూన్ 15 (జన సముద్రం న్యూస్):**

మండలంలోని సోనాపూర్ గ్రామం శివారులోని లోతుర్రే మార్గం మధ్యలో సోయం సంగీత చెందిన ఆవు ప్రమాదవశాత్తు విద్యుత్ ట్రాన్స్ఫార్మా వైరుకు తగిలి షాక్ కు గురై మృతి చెందింది. ముందస్తుగా విద్యుత్ ట్రాన్స్ ఫార్మా చుట్టూ కంచె వేయాలని విద్యుత్ అధికారులు ఆ భూమి యజమానికి తెలియపరచాలి. జాగ్రత్త పాటించకపోవడం వల్ల ఒక మూగ జీవి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ తీగ కు తగిలిన సోనాపూర్ తండా శివారులోని ఉన్న పొలంలో ఉన్న ట్రాన్స్ఫారం కి తగిలి ఆవు అక్కడికక్కడే మృతి చెందినట్లు సోయం సంగీత తెలిపారు. విద్యుత్ వైర్లు రైతు పొలలలో గ్రామాలలో వేళడకుండా విద్యుత్ అధికారులు రైతులకు ప్రజలకు ముందస్తు సమాచారం తెలపాలి. మృతి చెందిన ఆవు విలువ సుమారు 60 వేలకు పైగా ఉంటుందని పేర్కొన్నారు. స్పందించి మృతిచెందిన ఆవు యజమానురాలు కు ఆర్థిక సాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# నూతన పిస్తా హౌస్ ను ప్రారంభించిన మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూన్.15) జనసముద్రం న్యూస్**



మేడ్చల్ మున్సిపాలిటీ చెక్ పోస్ట్ వద్ద నూతనంగా పిస్తా హౌస్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధులుగా మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ విచ్చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా పిస్తా హౌస్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ నాణ్యమైన ఆహారం అందిచడం,పరిశుభ్రమైన పదార్థాలను సరసమైన ధరలకు ప్రజలకు అందిస్తూ మన్ననలు పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ గొన్న మహేందర్ రెడ్డి,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రిజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్,తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి,మేడ్చల్ మున్సిపాలిటీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,మేడ్చల్ మండల్ అధ్యక్షులు రమణ రెడ్డి,గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు సాయి పేట శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్లు,మాజీ ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# మహిళ చట్టాలపై సఖి అవగాహన కార్యక్రమం.

- **సఖి సెంటర్ లీగల్ కౌన్సిలర్ శ్రీదేవి.**

**జనసముద్రం న్యూస్ జూన్ 15 ఎల్కతుర్తి మండలం.**

ఎల్కతుర్తి మండలం ఇంద్రానగర్ గ్రామపంచాయతీ లో సఖి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.సఖి యొక్క ముఖ్య ఉద్దేశాలు అందించిన సేవలను తెలియజేయుటకు సఖి సెంటర్ లీగల్ కౌన్సిలర్ శ్రీదేవి మేడం పాల్గొని సఖి సెంటర్ యొక్క



ముఖ్య ఉద్దేశాలు అందించిన సేవలను వివరించడం జరిగింది. చట్టాలపై ప్రతి ఒక్క మహిళలకు అవగాహన ఉండాలని చెప్పడం జరిగింది. గృహ హింస లైంగిక వేధింపులు పనిచేసేచోట వేధింపులు అత్యాచారాలు ఇలాంటి రక్షణ పొందడానికి సఖి సెంటర్ పనిచేస్తుందని చెప్పడం జరిగింది. సమస్య ఉన్నప్పుడు ఉమెన్ హెల్ప్ లైన్ నెంబర్181, చైల్డ్ లైన్ నెంబర్ 1098 కు కాల్ చేయడం ద్వారా తక్షణ సహాయం రక్షణ లభిస్తుందని అదేవిధంగ 08702452112, 7382983088 అనే నెంబర్ లకు కాల్ చేయడం ద్వారా బాధిత మహిళలకు సహాయం అందించ బడుతుంది అని చెప్పి ఈ అవకాశం బాధితులు సద్వినియోగం చేసుకోవాలనీ లీగల్ కౌన్సిలర్ శ్రీదేవి కోరారు. ఈ సదస్సులో సఖి కేస్ వర్కర్ భారతి, జ్యోతి, సుమలత,రాధిక,ఎస్ హెచ్ జి మెంబర్స్ పాల్గొనడం జరిగింది.

# రక్తదానం చేయండి ప్రాణధాతలుగా మారండి

- **తాండూరు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో రక్తదానం చేసిన పెద్దేముల్ విష్ణు అన్న యువసేన సభ్యులు**

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి పెద్దేముల్ (జూన్15)**









రక్తదానం చేయడం ద్వారా ఒక ప్రాణాన్ని కాపాడినవారవుతారు.మీ దాతృత్వం మరొకరి జీవితంలో సరికొత్త ఆశను చిగురింపజేస్తుంది.సాటి మనిషి ప్రాణాలు కాపాడటంలో రక్తదానానికి మించిన దానం లేదు.రక్తదానం చేసి ప్రాణదాతలు కండి.ప్రపంచ రక్తధాత దినోత్సవాన్ని పురస్కరించుకొని తాండూరు బ్లడ్ బ్యాంక్ వారి పిలుపుమేరకు తాండూరు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి లో పెద్దేముల్ మండల సొసైటీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి యువసేన సభ్యులు నరేష్ సాగర్,వంశీ,నరేష్,శ్యామ్ కుమార్,జనార్ధన్,ఐదుగురు సభ్యులు రక్తదానం చేయడం జరిగింది.విష్ణు అన్న యువసేన సభ్యులు ఆపదలలో ఉన్నపుడు ఎల్లప్పుడు ముందుంటారని బ్లడ్ బ్యాంక్ సిబ్బంధి కొనియాడారు.రక్తదానం చేసినందుకు ఆసుపత్రి సిబ్బంధి విష్ణు అన్నయువసేన సభ్యులను అభినందించి,దన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విష్ణు అన్న యువసేన సభ్యులు పర్యాద రవికిరణ్,నరేష్ సాగర్,హాస్పిటల్ సిబ్బంధ్ మంజుల,శ్రీనివాస్,లక్ష్మణ్,మోసిన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ పంపిణీ చేసిన మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూన్.15) జనసముద్రం న్యూస్**

ఘట్కేసర్ మున్సిపాలిటీలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఈడబ్ల్యూఎస్ కాలనీలోనీ తెలుగు మీడియం పాఠశాలలో విద్యార్థిని,విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు మరియు నోట్ బుక్స్ లు పంపిణీ చేసిన ఘట్కేసర్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ పలుగుల మాధవ రెడ్డి.ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం కేసీఆర్ మంచి ఉద్దేశంతో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. తల్లిదండ్రులు మా పిల్లలను ప్రవేట్ స్కూల్లోకి పోకుండా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి తమ పిల్లల భవిష్యత్తుకు ఉజ్వల భవిష్యత్తుకు బాట వేయాలని, ప్రభుత్వ పాఠశాలలో



విద్యాభ్యాసించడం వలన నాణ్యమైన విద్యను అనుభవిజ్ఞాన టీచర్లతో బోధించబడుతుంది అని, ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థిని, విద్యార్థులు ప్రతిరంగంలో ముందు ఉన్నారని ఆయన అన్నారు. జయశంకర్ బడి బాటలో భాగంగా ఉపాధ్యాయులు ఎవరైతే విద్యార్థులు చదువుకు దూరంగా ఉన్నారో వారి ఇంటికి వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ చదవడం వల్ల కలిగే లాభాల గురించి వివరించి,ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తున్నా వసతులను వివరించి వారి పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన అన్నారు.అదేవిధంగా పిల్లలకి మధ్యాహ్న భోజనం నాణ్యంగా ఉండేటట్టు ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులు చూడాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యురాలు దేవరకొండ పద్మ రాజాచారి,స్థానిక నాయకులు ఎండి నజీర్,మడి పడగే లక్ష్మయ్య,ఇక్బాల్,బర్ల లక్ష్మయ్య ముదిరాజ్, ప్రధానోపాధ్యాయులు రాజి రెడ్డి, ఉపాధ్యాయులు హైమావతి, విజయలక్ష్మి, సరిత, ఆయా విజయ, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రోఫీలు గెల్చుకొన్న సైనిక్ స్కూల్ విద్యార్థులు

- **విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపల్ కాళహస్తి**

**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక్ పాఠశాల, రుక్మాపూర్, మండలం చొప్పదండి, జిల్లా కరీంనగర్ విద్యార్థి అజయ్, తొమ్మిదవ తరగతి, ఇటీవల ఫైన్ ఆర్ట్స్ స్కూల్, ఘట్కేసర్, హైదరాబాద్ లో జరిగిన వేదిక్ మాథ్స్ అండ్ కార్టూన్ మేకింగ్ లో బెస్ట్ పెర్ఫార్మర్ ట్రోఫీ గెలుచుకున్నాడు. ఇంకో విద్యార్థి నరేష్, ఇంటర్ ద్వితీయ జూనియర్స్ స్టేట్ లెవెల్ బాక్సింగ్ టోర్నమెంట్ ఇటీవల నిజామాబాద్ లో జరిగింది. దీనిలో ఇతను బెస్ట్ అప్ కమింగ్ బాక్సర్ ట్రోఫీ అందుకున్నాడు. మరో విద్యార్థి దుర్గారాజ్, తొమ్మిదవ తరగతి, తెలంగాణ రాష్ట్ర జూనియర్ హాకీ టోర్నమెంట్ అదిలాబాద్ లో ఈ నెల 10నుండి 12వరకు జరిగిన పోటీలలో రాణించినందుకు ప్రత్యేక బహుమతి అందుకొన్నాడు. ట్రోఫీలు గెల్చుకొన్న



విద్యార్థులను మరియు ఫిజికల్ డైరెక్టర్ ఇనాక్ బాల సుందరం, ప్రిన్సిపాల్ జి. కాళహస్తి అభినందించారు.

# రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు:

**జన సముద్రం న్యూస్ జైపూర్ 15:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లో నూతన మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం మొదటిసారిగా చెన్నూరు నియోజకవర్గానికి విచ్చేసిన కార్మిక, ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీలు, మైనింగ్, జియాలజీ శాఖల మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు, రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారాధ్యంలోని ప్రభుత్వం పేదలు బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తున్నట్టు, 2023 సార్వత్రిక ఎన్నికలలో నేను కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసినప్పుడు ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తానని ప్రజలకు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిమానులు పాల్గొన్నారు.

# చింతలపూడి మండలం నాగిరెడ్డిగూడెం గ్రామము లో దాడులు నిర్వహించగా ,భూక్యా రమేష్ అను వ్యక్తి కి సంబంధించిన (200) లీటర్ల పులిసిన బెల్లపు ఊట ను ధ్వంసం

**జన సముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి జూన్ 15**

చింతలపూడి మండలం , చింతలపూడి నగర పంచాయతీ కు చెందిన శ్రీ వెంకటేశ్వర అసన్ కిరాణా డ్రై ఫ్రూట్స్ దుకాణము యొక్క యజమాని పాత నాటు సారాయి కేసులో బెల్లం సరఫరా చేసిన అక్కాల శివాజీ ను ఈ రోజు అదుపులో తీసుకొని , మేజిస్ట్రేట్ వారి ఎదుట హాజరు పరచగా , మేజిస్ట్రేట్ వారు ఆ వ్యక్తి ను రిమాండ్ విధించారు! అలాగే ఈ రోజు ఎన్ఫోర్స్మెంట్ ఎస్.ఐ. బి.రాజేంద్ర మరియు వారి సిబ్బంది కామవరపుకోట మండలం గుంటుపల్లి గ్రామము లో దాడులు నిర్వహించగా , నూతి లక్ష్మయ్యలి అను వ్యక్తి కి సంబంధించిన (50) లీటర్ల పులిసిన బెల్లపు ఊట ను ధ్వంసం చేసి , అతని పై పరారీ కేసు నమోదు చేయడమైనది!





అలాగే ఈ రోజు ఎన్ఫోర్స్మెంట్ సి.ఐ. ఫణి కుమార్ మరియు వారి సిబ్బంది చింతలపూడి మండలం నాగిరెడ్డిగూడెం గ్రామము లో దాడులు నిర్వహించగా , భూక్యా రమేష్ అను వ్యక్తి కి సంబంధించిన (200) లీటర్ల పులిసిన బెల్లపు ఊట ను ధ్వంసం చేసి , అతని పై పరారీ కేసు నమోదు చేయడమైనది! చేయడమైనది! ఈ కార్యక్రమంలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ.లు, అబ్దుల్ ఖలీల్ , జె.జగ్గారావు, మరియు సిబ్బంది పాల్గొన్నారు అని చింతలపూడి సి.ఐ. పి.అశోక్ తెలిపినారు!

# నేడు అంతర్జాతీయ పితృ దినోత్సవం

**కాకినాడ జన సముద్రం న్యూస్ జూన్ 15**

**శీర్షిక:**

అంతర్జాతీయ పితృ దినోత్సవశుభాకాంక్షలు.జూన్15
జీవితంలో ఎన్ని ఆటుపోట్లుఎదురైనా
ఎన్ని తుపానులు వచ్చిన రక్షణ కవచమై
నిలిచి ప్రేమను పంచుతు...
బ(త్రు)కర్థం చెప్పిన భగవంతుడు నాన్న ..!
గెలిచినప్పుడు పదిమందికి ఆనందంగా
చెప్పుకునే వ్యక్తి, ఓడినప్పుడు భుజంపై
తట్టి గెలుస్తావులే అని దగ్గరకి
తీసుకుని హత్తుకునే వ్యక్తి నాన్న..!
ఓ ఆప్యా యత, ఓ భరోసా, ఓ త్యాగం నాన్న..!
తొలి గురువు, స్నేహితుడు, మార్గదర్శి నాన్న..!
తానే బొమ్మయి ఆడించే వ్యక్తి నాన్న..!
సరైన మార్గంలో పయనింప చేస్తూ
గమ్యా న్ని పరిచయం చేసిన వ్యక్తి నాన్న..
నాన్న నాతో లేకపోయినా ఆయన జ్ఞాపకాలను
మధురమైన స్మృతులుగా మలచుకున్న....
మీ ప్రేమ నా కలలకు ఇంధనంలా పనిచేస్తుంది
నాన్న మీకు నేను ఎప్పటికీ కృతజ్ఞురాలిని.



అంతర్జాతీయ పితృ దినోత్సవ శుభాకాంక్షలతో..
రచన?మంజుల పత్తిపాటి .
మాజీ డైరెక్టర్
ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ .
యాదాద్రి భువనగిరి జిల్లా,
తెలంగాణ రాష్ట్రం.
చరవాణి 9347042218

# గ్రంధాలయాలతో జ్ఞానం మే కాదు మానవ పురోగతికి దోహదపడతాయి

● **గ్రంథాలయ పరిరక్షణకై గళమెత్తిన మేధావి వర్గం**

**జనసముద్రం న్యూస్, ద్వారకానగర్, విశాఖపట్నం, జూన్14,**

గ్రంధాలయాలతో జ్ఞానం, విజ్ఞానమే కాదు మానవ పురోగతికి దోహదపడతాయని మాజీ వైస్ ఛాన్సలర్, యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పూర్వ సభ్యులు ఆచార్య కె.యస్.చలం అన్నారు. దేశంలో హిందీ తర్వాత స్థానంలో ఉన్న తెలుగు లో పుస్తకాల ప్రచురణ తగ్గిపోతుందని, పబ్లిషింగ్ సంస్థలు కూడా మూతపడుతున్నాయి అన్నారు. గ్రంధాలయ ఉద్యమంలో ప్రజల భాగస్వామ్యం అవసరం అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ పునర్వికాస ఉద్యమ వేదిక శనివారం "మేధా మథనం" పేరిట విశాఖ పౌర గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన చర్చా గోష్టి లో ఆయన అధ్యక్షత వహించి మాట్లాడుతూ పుస్తకంతో తనకు గల అనుబంధాన్ని వివరించారు. పుస్తకాల వల్లే తాము ఈ స్థాయికి వచ్చాం అన్నారు.ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలుగులో పుస్తక ముద్రణలు తగ్గి పోయాయన్నారు . కేరళలోని గ్రంథాలయ నిర్వహణా తీరును తెలియజేస్తూ,మన రాష్ట్రంలోని వెనుకబాటు తనాన్ని చెప్పారు. ఇందులో ప్రభుత్వ లోపమే కాదు,మన లోపము కూడా ఉందన్నారు.ప్రభుత్వ మీద ఒత్తిడి తీసుకురావాలసిన అవసరం ఉందని,ప్రజలను సమాయత్తం చేయవలసిన అవసరం ఉందన్నారు.గ్రంధ్రాలయాల అభివృద్ధి కి స్థానిక సంస్థల పాత్ర తీరకమైందన్నారు. ప్రజల నుంచి గ్రంధాలయ సెస్ వసూలు చేస్తున్నా లైబ్రరీలకు నిధులు విడుదల చేయట్లేదు అన్నారు. గ్రంథాలయాలు ప్రస్తుతం ప్రభుత్వ ఆదరణ లేక దీనావస్థలో ఉండడం చేత, విజ్ఞులైన వారు వాటిని చూస్తూ ఉదాసీనత తో విడిచిపెడితే తెలుగు జాతి తన జ్ఞాన దృష్టిని కోల్పోయే ప్రమాదం ఉందన్నారు . ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ పునర్వికాస ఉద్యమ వేదిక కన్వీనర్ వల్లూరి శివప్రసాద్ మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించాయి అన్నారు. ఆ సమయంలో ప్రజలను చైతన్య పరచడానికే గ్రంధాలయ ఉద్యమం పుట్టిందన్నారు.1930 లోనే ఇది ప్రారంభమైంది అన్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయాల దిశ దశ -ప్రజల కర్తవ్యం అన్న అంశంపై వారి వారి అభిప్రాయాలను, సూచనలను, భవిష్యత్తు కార్యాచరణను



నిర్దేశించారు. ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలు వెనుక బడి ఉండడం వలన సమాజానికి కలిగే నష్టాన్ని వివరించారు. గ్రంథాలయ నిధులు దుర్వినియోగాన్ని ప్రస్తావించారు. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపారు. ప్రభుత్వ బాధ్యతలను గుర్తు చేశారు. విజయవాడలో జరిగిన సమావేశ వివరాలను సభ ముందుంచారు. ఇది తాత్కాలిక ఉద్యమం కాదని నిత్య పోరాటమన్నారు. మాజీ ఉపకులపతి, ఆంధ్ర రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు రొక్కం సుదర్శన్ మాట్లాడుతూ గ్రంథాలయాలు పురోగతికి చిహ్నాలని,మానవ అభివృద్ధికి అవి నాంది పలుకుతాయని అన్నారు. గ్రంథాలయాలు ప్రజల ఆస్తిగా భావించాలన్నారు. వీటిని అభివృద్ధి చేస్తే ప్రజలకు సంక్షేమ కార్యక్రమం చేసినట్లేనని భావించాలన్నారు. ముఖ్యంగా ఆర్థిక వనరులు లేక గ్రంథాలయాల పురోగతి ఆగిపోయింది అన్నారు .పుస్తకాలు కొనే శక్తి లేని వారికి గ్రంథాలయాలు ఎంతో ఉపయోగకరమని వివరించారు. జీవీఎంసీ నుంచి గ్రంథాలయాలకు 117 కోట్లు బకాయి ఉందని తెలిపారు. 2024 -25 సంవత్సరానికి 25 కోట్లు రావాల్సి ఉందన్నారు.కేంద్ర, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ పై ఒత్తిడి తెస్తే ప్రత్యేక గ్రాంట్ గ్రంథాలయులకు విడుదల చేసే అవకాశం ఉందన్నారు. మాజీ విసి, ఆచార్య హెచ్.లజపతిరాయ్ ఉపన్యసిస్తూ గ్రంథాలయాల్లో విద్యార్థులు చదువుకునే విధంగా అలవాటు చేయాలన్నారు. పాఠశాల స్థాయి నుంచే ఇది విధిగా జరగాలని సూచించారు. పిల్లలుచే ఎక్కువగా పుస్తకాలు చదివించాలంటే, తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను సంసిద్ధ పరచవలసి ఉందన్నారు . ప్రజలను చైతన్యపర చాలన్నారు. దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ ఫౌండర్ వైస్ ఛాన్సలర్ ఆచార్య వై. సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యంగా ఉందో తెలియజేయాలన్నారు. గ్రంథాలయ సెస్ గురించి ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలన్నారు.చదివే అలవాటు తగ్గి పోయిందని,పుస్తక ప్రాధాన్యతను గుర్తించాలని అభిప్రాయ పడ్డారు. ప్రొఫెసర్ జి. నాగేశ్వరరావు పూర్వ వైస్ ఛాన్సలర్ ఆంధ్ర విశ్వవిద్యాలయం ఎమ్.వి.యస్.శర్మ ఎడిటర్ ప్రజాశక్తి బుక్ హౌస్ మాట్లాడుతూ, రీజనల్ లైబ్రరీ దీనావస్థ ను వివరించారు. యువతను భాగస్వామ్యం చేసి ఉద్యమం నడపాలన్నారు. పుస్తకం యొక్క ప్రాధాన్యతను చెప్పారు. రైటర్స్ అకాడమీ , ఛైర్మన్ వి.వి.రమణమూర్తి మాట్లాడుతూ విశాఖపట్నం జిల్లా కేంద్ర గ్రంథాలయం స్థలం దురాక్రమణ ను వెల్లడించారు.అసెంబ్లీ,. ప్రభుత్వ సమావేశాల్లో గ్రంథాలయ ప్రస్తావన ఉండేటట్లు చూడవలసిన అవసరం ఉందన్నారు. ప్రక్క రాష్ట్రాల్లో ఉన్నట్లు మన రాష్ట్రంలో గ్రంథాలయ ప్రగతి లేకపోవడం దురదృష్టకరం అన్నారు. విద్యార్థులకు స్వేచ్ఛ లేని కార్పొరేట్ కళాశాలలు పై దృష్టి పెట్టాలన్నారు.అధికారులు ఎప్పుడు కప్పుడు గ్రంథాలయాలు పై రివ్యూ జరపాలన్నారు. గ్రంథాలయాలు అభివృద్ధికి లీడర్ పత్రిక ముందు ఉంటుందన్నారు. నల్లి ధర్మారావు జర్నలిస్టు సాహితీ వేత్త చెబుతూ, గ్రంథాలయ చరిత్రను వివరించారు. ప్రాచీన గ్రంథాలయాలును పరిరక్షించాలని కోరారు. సాహిత్య రంగంలో జరిగిన నష్టాన్ని ప్రస్తావించారు. డా.డి.వి.సూర్యారావు. జాయింట్ సెక్రటరీ విశాఖ పౌర గ్రంథాలయం ప్రసంగిస్తూ గ్రంథాలయాలు పత్రికలును కొనుక్కునే పరిస్థితిలో లేవన్నారు. ప్రభుత్వ పథకాలు ఎందులోనూ గ్రంథాలయం లేదన్నారు. రచయితలు ఉన్నారు కానీ పాఠకులు లేరని, దానిపై దృష్టి పెట్టాలన్నారు. బి.ఎల్.నారాయణ అధ్యక్షులు పౌర గ్రంథాలయ సేవాసమితి మాట్లాడుతూ, జిల్లా గ్రంథాలయ దురాక్రమణ ఘటనను గుర్తు చేశారు.సాహితీవేత్త మేడా మస్తాన్ రెడ్డి , శిరేల సన్యాసిరావు ఎడిటర్ విశాఖ సంస్కృతి మాస పత్రిక కె.నరసింహం ఎడిటర్ సమాజ హిత డైలీ .బద్రి కూర్మారావు జానపద కళాపీఠం. డా.జైపాల్,జయదేవ్ హరి నారాయణ,తదితరులు పాల్గొన్నారు ఈ సభా నిర్వాహణలో విశాఖపట్నం విజయనగరం శ్రీకాకుళం ఉమ్మడి జిల్లాల కన్వీనర్లు బసు పోతన, విశాఖ జిల్లా కన్వీనర్ బుడుమూరి సూర్యారావు, శ్రీకాకుళం జిల్లా కన్వీనర్ రత్నాల బాలకృష్ణ విజయనగరం జిల్లా కన్వీనర్ ఉప్పల అప్పలరాజు ప్రధాన కార్యదర్శి అరసం విశాఖ జిల్లా పాల్గొన్నారు.

# పాస్ పోర్ట్ పోయింది ,దొరికితే ఇవ్వండి

**జనసముద్రం న్యూస్, గోపాలపట్నం, విశాఖపట్నం, 14, జూన్**




పాస్ పోర్ట్ పోయింది ,,ఎవరికైనా దొరికితే దయా చేసి ఎవరికైనా దొరికితే తన అడ్రస్ కి వాపస్ చేయండి,అని కొయ్యన మురళి తెలియజేశారు,,తాను షీల నగర్ నుంచి గోపాల పట్నం వైపుగా రాకపోకలు సాగించే క్రమంలో తన యొక్క పాస్ పోర్ట్ ను పోగొట్టు కోవడం జరిగింది అని చెప్పారు, పాస్ పోర్ట్ బేరింగ్ నెంబర్ 9917589,దయా చేసి ఎవరికైనా దొరికితే దగ్గరలో పోలీస్ స్టేషన్ లో గాని లేదా తన యొక్క చిరునామా ,, కొయ్యన మురళి,సన్నాఫ్ మోహన్ రావు,శ్రీనుబాబు నగర్, గోపాలపట్నం,విశాఖపట్నం,చిరునామా కు దయచేసి పంపగలరాని ఆశిస్తున్నాను అని చెప్పారు,,లేదా తన సెల్ ఫోన్ కు ఫోన్ చేసి తెలియ పరిచి నట్లయితే తానే వొచ్చి తీసుకుంటాను అని చెబుతున్నారు,, సెల్ నంబర్8498888007,

# టేకులోడు గ్రామపంచాయతీ సంస్థగత ఏకీగ్రేవం

**చిలమత్తూరు జనసముద్రం జూన్ 15**



చిలమత్తూరు మండలంలో టేకులోడు గ్రామపంచాయతీ సంస్థగత కమిటీలను టీడీపీ మండల కన్వీనర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.సర్పంచ్ సరోజమ్మ,నాయకులు బయపరెడ్డి, రామంజీ,మదన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపిక చేశారు,అధ్యక్షుడిగా రంగారెడ్డి,ఉప అధ్యక్షుడిగా నాగప్పను ఎంపిక చేశారు పంచాయతీ పరిధిలో తెలుగు దేశం పార్టీ కార్యక్రమాపాలు నిరూపించలన్నారుఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# చింతలపూడి చారిటబుల్ ట్రస్ట్ తరపున విద్యార్థినికి ఆర్థిక సహాయం.



**జనసముద్రం న్యూస్ పిడుగురాళ్ల (బ్యూరో) జూన్ 15.**

పిడుగురాళ్ల పట్టణానికి చెందిన ఏపూరి ఆకాంక్ష (తండ్రి ఆంజనేయులు ) ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థి కి చింతలపూడి చారిటబుల్ ట్రస్ట్ తరపున పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన వైయస్ఆర్ సీపీ రాష్ట్ర వైద్యుల విభాగం అధికార ప్రతినిధి డా. చింతలపూడి అశోక్ కుమార్

# వెలుగూరి శ్రీనివాసరావు ధర్మపత్ని వరలక్ష్మి సిల్వర్ జూబ్లీ వివాహ వార్షికోత్సవ సందర్భంగా 300 మందికి అన్న ప్రసాద భోజనాలు పంపిణీ కార్యక్రమం

**జనసముద్రంన్యూస్, జూన్ 15**




పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లో ప్రతి శనివారం శ్రీ వాసవి సేవ అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో 300 మందికి అన్న ప్రసాద భోజనాల పంపిణీ కి ఈవారం దాతలుగా వెలుగూరి శ్రీనివాసరావు ధర్మపత్ని వరలక్ష్మి సిల్వర్ జూబ్లీ వివాహ వార్షికోత్సవ సందర్భంగా కుమారుడు వెలుగూరి వంశీ ధర్మపత్ని సాయి మహేశ్వరి, కుమార్తె భవిత కుమారి,అల్లుడు కూతురు పోకూరి కైలాష్ ధర్మపత్ని మౌనిక వీరి సహాయంతో అన్నప్రసాద భోజనాలు పంపిణీ కి సహకరించటం జరిగినది. ఈ నారాయణ సేవా కార్యక్రమాలు ఫౌండర్ భవిరిశెట్టి రామారావు, అన్న ప్రసాద మహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, మాడిశెట్టి పుష్పలత, పల్లా పద్మ, చింతల శారద, గుండా మహేశ్వరి, చిన్ని అనంతలక్ష్మి, సూరే ధనలక్ష్మి, మద్దు హైమావతి, గుండా ప్రసన్న, ఊటుకూరి వాణి, చింతా సుశీల, చింతా రేణుక, ఊటుకూరివెంకాయమ్మ తదితరులు ఈ నారాయణ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పందలపాక ఉన్నత పాఠశాలలో యోగ ఆంధ్ర సన్నద్ధ కార్యక్రమం

**జనసముద్రంన్యూస్:బిక్కవోలు జూన్:14**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం పందలపాక శ్రీ పడాల పెద్ద పుల్లారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రభుత్వ ఆదేశానుసారం ఈనెల 21వ తారీఖున జరుగు అంతర్జాతీయ యోగా దినోత్సవం లో భాగంగా సన్నద్ధ కార్యక్రమాలను నిర్వహించారు పాఠశాల ఆట స్థలం నందు ప్రధానోపాధ్యాయులు చిర్ల శ్రీనివాసరెడ్డి పరిరక్షణలో వ్యాయామ దర్శకులు ద్వారంపూడి యువరాజా రెడ్డి యోగా శిక్షకులుగా కార్యక్రమం నిర్వహించారు ప్రభుత్వ ఆదేశానుసారం 45 నిమిషాల కార్యక్రమం ప్రకారం ప్రార్థన సూక్ష్మవ్యాయమాలు ఆసనాలు ప్రాణయామాలు



ధ్యానం ముగింపు ప్రార్థన తో నియమబద్ధంగా యువ రాజారెడ్డి విద్యార్థులు ఉపాధ్యాయులతో చేయించారు ఆసనాలలో తాడసనం వృక్షాసనం త్రికోనాసనం అర్థ చక్రాసనం పద్మాసనం వజ్రాసనం హలాసనం ధనురాసనం భుజంగాసనం సర్వాంగాసనం సుఖాసనం వంటి పలు ఆసనాలను విద్యార్థులు ఉపాధ్యాయులతో నియమబద్ధంగా యువరాజ రెడ్డి చేయించారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి మనిషి తమ జీవితంలో యోగాన్ని అంతర్భాగం చేసుకుంటే అనారోగ్యం లేకుండా ఆరోగ్యవంతులుగా జీవించవచ్చని మానసిక ప్రశాంతత కలుగుతుందని తెలిపారు జూన్ 21 వరకు ప్రతిరోజు సాయంత్రం సన్నద్ధ యోగా కార్యక్రమాలు పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కోనాల సత్తిరాజు, ఉపాధ్యాయ ప్రతినిధి కర్రీ వీరెడ్డి, తల్లిదండ్రుల కమిటీ సభ్యులు జక్క వీరభద్రరావు,పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# యాక్సిడెంట్‌కు గురైన సురేందర్ రెడ్డిని పరామర్శించిన టిడిపి యువనేత మండిపల్లి నిశ్చల్ నాగిరెడ్డి

**గాలివీడు, జనసముద్రం న్యూస్ జూన్ 15:**



బురుజుపల్లి గ్రామానికి చెందిన పడమటి కోన సురేందర్ రెడ్డి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న పరిస్థితిని తెలుసుకునేందుకు టిడిపి యువ యువనేత మండిపల్లి నిశ్చల్ నాగిరెడ్డి వ్యక్తిగతంగా వెళ్లి పరామర్శించారు. సురేందర్ రెడ్డి రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి సన్నిహితులు. ఈ సందర్భంగా మంత్రి తనయుడు నిశ్చల్ నాగిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు.

# నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న టిడిపి యువనేత మండిపల్లి నిశ్చల్ నాగిరెడ్డి

**గాలివీడు, జనసముద్రం న్యూస్ జూన్ 15:**

అన్నమయ్య జిల్లా గాలివీడు మండలంలోని శ్రీనాథ్ కళ్యాణ మండపంలో మిట్టా ఈశ్వర్ రెడ్డి కుమార్తె నిశ్చితార్థ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకకు రాష్ట్ర



రవాణా యువజన క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తనయుడు, టీడీపీ నాయకులు మండిపల్లి నిశ్చల్ నాగిరెడ్డి హాజరైనారు. ఆయన వెంటా పలువురు నాయకులు ఉన్నారు.

# అనారోగ్యంతో మృతి చెందిన ఇమ్మడి రామకృష్ణ

● మృతుని కుటుంబానికి అండగా నిలిచిన ఆర్యవైశ్య సంఘం నాయకులు

**జనసముద్రంన్యూస్, జూన్ 15, కారంపూడి , పల్నాడు జిల్లా**
పల్నాడు జిల్లా లో మండల కేంద్రమైన కారంపూడిలో ఆర్యవైశ్య కులానికి సంబంధించిన ఇమ్మడి రామకృష్ణ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. రామకృష్ణ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తూ ఉన్నాడు. నిరుపేద కావడంతో దహన సంస్కారాలకు కూడా డబ్బులు లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని కారంపూడి ఆర్యవైశ్య సంఘం నాయకులు తెలుసుకొని ఆయన కుటుంబానికి సహాయం చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు దహన సంస్కారులకు 13000 అందించి కుటుంబ పోషణ కోసం మరో 10 వేల



రూపాయలను భార్యకు రామకృష్ణ కు ఇద్దరు చిన్నారులు ఉండటంతో వారి పేరున ఫిక్స్ డిపాజిట్ మరో 50,000 ఇవ్వటానికి ఆర్యవైశ్య పెద్దలు నిర్ణయం తీసుకున్నారు. అంతేకాకుండా మృతుని తల్లికి 10వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని కూడా అందజేశారు. మొత్తం 87 వేల రూపాయలు ఆర్యవైశ్య సంఘం నాయకులు మృతుని కుటుంబానికి సహాయం అందజేశారు. వారికి మనోధైర్యం కల్పించి తోడుగా ఉంటామని వారి కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం అధ్యక్షులు మద్దు హనుమంతరావు మాజీ అధ్యక్షులు చీతిరాల వెంకట కోటేశ్వరరావు మండల ఆర్యవైశ్య



సంఘం అధ్యక్షులు ఎస్విఆర్ కృష్ణ ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు సముద్రాల సాయి శ్రీ వాసవి అన్నప్రసాద కమిటీ ఫౌండర్ భవిరి శెట్టి రామారావు ఆర్యవైశ్య నాయకులు భవిరిశెట్టి పూర్ణచంద్రరావు, కొత్త నరసింహారావు, కంభంపాటి సత్యనారాయణ, మిత్తింటి సాంబశివరావు, కాసుల శ్రీనివాసరావు, కొలిశెట్టి మల్లికార్జునరావు, కజ్జం పెద్ద ఆంజనేయులు, వెచ్చ వాసు, ఆతుకూరి గోపి, ఊటుకూరి రాము, కొమ్మూరి శ్రీనివాసరావు, మిట్టపల్లి నాగేశ్వరరావు, కర్నాటి మహేష్, చేపూరి రవీంద్ర, వెచ్చ ఉమా మహేష్, కర్నాటి గోపాల కృష్ణమూర్తి, ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

● 25 లక్షల రూ.. చెక్కును మురళీ నాయక్ కుటుంబానికి అందజేసిన జనసేన పార్టీ తిరుపతి ,పాలకొండ ఎమ్మెల్యేలు

**పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,జూన్ 15:-**
ఇండియా పాకిస్తాన్ యుద్ధంలో దేశం కోసం వీరమరణం పొందిన జవాన్ మురళి నాయక్ కుటుంబానికి 25 లక్షల సొంత డబ్బు అందజేస్తానని మురళి నాయక్ అంత్యక్రియలు సమయంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు.శనివారం మురళి నాయక్ తల్లిదండ్రులకు జనసేన ఎమ్మెల్యేలు ఆరని శ్రీనివాసులు (తిరుపతి) నిమ్మల జయకృష్ణ (పాలకొండ) అహుడ చైర్మన్ టీసీ వరుణ్ తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పలువురు జనసేన ముఖ్య నేతలు




మురళీనాయక్ స్వగ్రామమైన శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లి తండాకు చేరుకుని మురళీనాయక్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఎమ్మెల్యేల చేతులమీదుగా మురళి నాయక్ తల్లిదండ్రులకు చెక్ రూపంలో ఆర్థిక సహాయాన్ని అందజేశారు.మురళి నాయక్ తల్లిదండ్రుల క్షేమ సమాచారాలను జనసేన నాయకులు అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని కూటమి ప్రభుత్వం మీ కుటుంబానికి అండగా ఉంటుందని ఎమ్మెల్యేలు హామీ ఇచ్చారు.పవన్ కళ్యాణ్ ను మీరు ఎప్పుడైనా కలవడానికి అవకాశం ఉంటుందని ఎమ్మెల్యేలు చెప్పారు.మురళీ తల్లిదండ్రులు జ్యోతిబాయి, శ్రీరామ్ నాయక్‌లకు ధైర్యం చెప్పారు. యావత్ దేశం గర్వపడేలా దేశ రక్షణలో విధులు నిర్వర్తించిన మురళీ కుటుంబానికి యావత్ దేశం రుణపడి ఉంటుందని ఎమ్మెల్యేలు అన్నారు.మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ దేశ రక్షణ కోసం ప్రాణ త్యాగం చేసిన మురళీ నాయక్ తల్లిదండ్రులకు దేశ ప్రజలు రుణపడి ఉన్నారని పేర్కొన్నారు.కన్న కుమారుడు దేశం కోసం ప్రాణాలు అర్పిండంతో మురళి నాయక్ తల్లిదండ్రులు ఎలాంటి సహనం కోల్పోకుండా ఎంతో ధైర్యంతో సమాజానికి స్ఫూర్తిగా నిలిచారని ఎన్ని జన్మలెత్తినా ఆ తల్లిదండ్రుల రుణం తీర్చుకోలేనిదని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి అన్నారు.దేశ ,రాష్ట్ర ప్రభుత్వాలు ఆ కుటుంబానికి అండగా ఉంటాయని పేర్కొన్నారు.

# నేడు ఉమ్మడి దయాకర్, ఉమ్మడి వశిష్ట పుట్టినరోజు వేడుకలు భారీ అన్నదానం

**ఓబులవారిపల్లి జన సముద్రం, న్యూస్ జూన్ 15**
ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం రైల్వే కోడూరు మండలం వెంకట రెడ్డి పల్లి గ్రామపంచాయతీ ఎన్ వి ఎస్ గిరిజన కాలనీ వాస్తవ్యులు మంచికి మారుపేరుగా జీవనం కొనసాగిస్తున్న ఉమ్మడి వేణు ఉమ్మడి లక్ష్మీదేవి దంపతుల ముద్దుల కుమారులు ఉమ్మడి దయాకర్, ఉమ్మడి వశిష్ట జన్మదినోత్సవం, సందర్భంగా పుట్టినరోజు వేడుకలను భారీ కేక్ కట్ చేసి భారీ అన్నదానం జరిపించుటకు 15-06-25 న ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం జాతీయ ప్రధాన రహదారి ముక్క వారి పల్లె శ్రీ వెంకటేశ్వర స్వామి తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపం సమీపంలోని జీవనజ్యోతి ఆనంద నిలయం కార్యాలయం వారి అనుబంధం పెద్ద ఊరంపాడు పాపిరెడ్డిపల్లి రాళ్లచెరువు పల్లి మూడు ప్రధాన గ్రామాల మధ్యన,అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్విత నిత్య అన్నదాన ఆశ్రమమునందు ఉమ్మడి దయాకర్ ఉమ్మడి వశిష్ట పుట్టినరోజు వేడుకలను చిన్నారుల మధ్యన బాల బాలికల మధ్యన దివ్యాంగుల మధ్యన వయోవృద్ధుల మధ్యన, భారీ కేక్ కట్ చేసి బాలురకు బాలికలకు దివ్యాంగ మహిళలకు దివ్యాంగ పురుషులకు వయోవృద్ధ మహిళలకు ఓయో వృద్ధ పురుషులకు, కేక్ పంచిపెట్టి అందరికీ ఆప్యాయంగా తినిపించి అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం చిన్నారులకు బాల బాలికలకు దివ్యాంగులకు దివ్యాంగ పురుషులకు దివ్యాంగ మహిళలకు వృద్ధులకు ఓయో వృద్ధ పురుషులకు, ఓయోవృద్ధ మహిళలకు అలాగే పాదచారులకు బాటషారులకు ఆధారిన వెళ్లే చిరు వ్యాపారులకు అలాగే ఆకలి తీర్చుకోవాలని ఎదురు చూసే ప్రతి ఒక్కరికి భారీ అన్నదాన



కార్యక్రమం ఏర్పాటు చేసి 15.06.25న మధ్యాహ్నం 12 గంటల నుండి ఉమ్మడి వేణు, ఉమ్మడి లక్ష్మీదేవి దంపతులు మరియు వారి ముద్దుల కుమారులు ఉమ్మడి దయాకర్, ఉమ్మడి వశిష్ట చేతులు మీదుగా ప్రత్యేకమైన స్పెషల్ భోజనాలను భారీ అన్న సంతర్పణ ద్వారా ఒక్కొక్కరు ఒక్కొక్క రకం భోజనాలను ఒక్కొక్కరు ఒక్కొక్క రకం కూరలను వడ్డిస్తూ అందరి ఆకలి తీర్చనున్నారు అందరి ఆకలి తీర్చుటకు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు పుట్టినరోజు వేడుకల ద్వారా అందరి ఆకలి తీర్చుటకు ఉమ్మడి దయాకర్ ఉమ్మడి వశిష్ట పుట్టినరోజు సందర్భంగా వారి తల్లిదండ్రుల ఉమ్మడి వేణు ఉమ్మడి లక్ష్మీదేవి దంపతుల కుటుంబాలకు ప్రత్యేకమైన అభినందనలు తెలిపిన జీవనజ్యోతి ఆనంద నిలయం చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామి మరియు జీవనజ్యోతి ఆనంద నిలయ బృందం అలాగే పుట్టినరోజు జరుపుకుంటున్న ఉమ్మడి దయాకర్ ఉమ్మడి వశిష్ట అన్నదమ్ముల పుట్టినరోజు వేడుకలు జీవనజ్యోతి ఆనంద నిలయము నందు అందరి ఆకలి తీర్చుటకు అవకాశం కల్పించుటకు అన్నదమ్ముల పుట్టినరోజు జీవనజ్యోతి ఆనంద నిలయంలో జరుపుకుంటున్న ఉమ్మడి వశిష్ట ఉమ్మడి దయాకర్ అన్నదమ్ములకు ప్రత్యేకమైన ముక్కోటి దేవతల ద్వారా ఆశీర్వాదాలు అందించిన జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామి మరియు వారి బృందం ఉమ్మడి వారి కుటుంబ సభ్యులందరికీ ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపిన జీవనజ్యోతి ఆనంద నిలయ బృందం బంధుమిత్రులతో జీవనజ్యోతి ఆనంద నిలయం చేరుకొనుటకు జీవనజ్యోతి ఆనంద నిలయ బృందం ఉమ్మడి దయాకర్ ఉమ్మడి వశిష్ట అన్నదమ్ములకు వారి తల్లిదండ్రులు ఉమ్మడి వేణు ఉమ్మడి లక్ష్మీదేవి దంపతులకు మరియు వారి బంధుమిత్రులకు ప్రత్యేకమైన స్వాగతం సుస్వాగతం తెలుపుతున్న జీవనజ్యోతి ఆనంద నిలయ బృందం
ఇలాగే ఎవరైనా పుట్టినరోజు వేడుకలు పెళ్లిరోజు వేడుకలు మరియు ఎలాంటి శుభకార్యాలైన జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు ఎంతో మంది ఆకలి తీర్చుటకు అవకాశం కలదని అన్నదానం జరిపించుటకు ఒక వారం రోజులు ముందుగా నమోదు చేసుకున్న వలెనని అన్నదానం జరిపించవలసిన దాతలు క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించాలని వర్కింగ్ మేనేజర్ రఘురామయ్య ప్రత్యేక ప్రకటనలో తెలిపారు 9703105755,868869374,7893603901,8096480915,9030068619,9440883354.

## మైనార్టీ పాలిటెక్నిక్ కళాశాల మరియు మైనార్టీ కళాశాల హాస్టల్ ను పరిశీలించిన కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్

**కదిరి, జన సముద్రం న్యూస్, జూన్ 15:-**
కదిరి పట్టణం ఆర్డీవో కార్యాలయం వద్ద ఉన్న మైనార్టీ పాలిటెక్నిక్ కళాశాల మరియు మైనార్టీ కళాశాల హాస్టల్ ను పరిశీలించి గత 10 సం.రా లుగా అభివృద్ధికి నోచుకొని కళాశాలను పరిశీలించి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరం కాలం లోనే మైనార్టీ కళాశాల అభివృద్ధికి చర్యలు తీసుకుని వచ్చే అకడమిక్ ఇయర్ లోపు



పనులు పూర్తి చేసి వాడుకలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు ఆదేశించిన కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఈ కార్యక్రమంలో ఆయా శాఖ అధికారులు,పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి విచ్చేసిన తిరుపతి,పాలకొండ జనసేన ఎమ్మెల్యేలు

● స్వాగతం పలికి శాలువాతో సత్కరించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



**పుట్టపర్తి, జన సముద్రం న్యూస్, జూన్ 15:-**
దేశ రక్షణ కోసం ప్రాణ త్యాగం చేసిన మురళీ నాయక్ కుటుంబాన్ని పరామర్శించి ఆ కుటుంబానికి రూ.25 లక్షలు ఆర్థిక సహాయాన్ని అందిస్తామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇచ్చిన మాట మేరకు శనివారం పుట్టపర్తి లోని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి క్యాంపు కార్యాలయానికి విచ్చేశారు.వారికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పుష్ప గుచ్చం అందించి స్వాగతం పలికారు.జన సేన ఎమ్మెల్యేలను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వారిని శాలువాతో సత్కరించి భగవాన్ శ్రీ సత్యసాయి బాబా చిత్ర పటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గ జన సేన నాయకులు పత్తి చంద్రశేఖర్, అబ్దుల్,టీడీపీ నాయకులు రామాంజనేయులు,రామారావు,లక్ష్మీపతి,గంగాధర్ నాయుడు,సామకోటి ఆదినారాయణ,అంబులెన్స్ రమేష్ ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## శెట్టిపల్లి వారి వివాహ మహోత్సవ వేడుకలో పాల్గొన్న రాష్ట్ర రవాణా యువజన క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**రాయచోటి, జనసముద్రం న్యూస్ జూన్, 15**
రాయచోటి టౌన్‌లోని పి.డి.ఆర్. కన్వెన్షన్ హాల్‌లో జరిగిన శెట్టిపల్లి వారి వివాహ మహోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మంత్రి వధూవరులకు మంగళమైన వైవాహిక జీవితం కోసం శుభాకాంక్షలు తెలిపారు



# తల్లికి వందనం పథకం లబ్దిదారులతో అనపర్తి శాసనసభ్యులు ముఖాముఖి.

**జనసముద్రంన్యూస్:బిక్కవోలు జూన్:14**
తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకం అమలు తో స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి బలభద్రపురం గ్రామంలో లబ్దిదారులుతో ముచ్చటించారు. ఈ సందర్భంగా లబ్దిదారులు ఇంతకు ముందు ప్రభుత్వం లో ఇంటికి ఒక్కరే 15000 వచ్చింది అని కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రతి ఇంటిలో చదువుకొనే పిల్లలు ఎంతమంది ఉంటే అంత మందికి ఒక్కొక్కరికి 15000 వచ్చింది అని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ తల్లికి వందనం పథకం అర్హులైన వారి అందరికి అందుతుంది అని ఇంకా ఎవరికైనా ఏవిధమైన సమస్యలు ఉన్నా స్థానిక సచివాలయంలో సంప్రదించాలిని తెలియజేసారు.త్వరలోనే మిగితా పథకాలు కూడా అమలు చేస్తామన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నల్లమిల్లి సుబ్బారెడ్డి, నల్లమిల్లి సుబ్బారెడ్డి(దత్తుడు),మల్లిడి సుబ్బారెడ్డి,(గ్రామశాఖ అధ్యక్షులు)మరియ ఎన్డీయే నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు..





# శ్రీనివాసులు మృతికి టిడిపి యువనేత మండిపల్లి నిశ్చల్ నాగిరెడ్డి సంతాపం

**చిన్నమండెం, చాలా సముద్రం న్యూస్ జూన్ 15:**
చిన్నమండెం మండలం దేవగుడి గ్రామానికి చెందిన శ్రీనివాసులు అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల తుదిశ్వాస విడిచారు. ఆయన మృతదేహానికి రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తనయుడు, తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు నిశ్చల్ నాగిరెడ్డి నివాళులు అర్పించారు. మరణ వార్తపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఆయన, శ్రీనివాసులు కుటుంబ సభ్యులను పరామర్శించి తన సానుభూతిని తెలిపారు.





## యోగా వలన ఆరోగ్య పరిరక్షణ సాధ్యం...

● జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్

**పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,జూన్ 15:**
యోగా సాధనలను వలన ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవడానికిసాధ్యమవుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తెలిపారు.శనివారం ఉదయం పుట్టపర్తి లోని సత్యమ్మ దేవాలయం వద్దనున్న సాంఘిక సంక్షేమ శాఖ ప్రభుత్వ బాలికల వసతి గృహం ప్రాంగణంలో యోగాంధ్ర కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యంగా మానసిక ప్రశాంతత,శారీరక ఆరోగ్యం కోసం యోగా ఎంతో దోహదపడుతుందని తెలిపారు.ప్రస్తుత తరుణంలో ఆధ్యాత్మిక,శారీరక మరియు మానసిక ఒత్తిడితో కూడిన జీవితంలో ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవడం ఎంతో ముఖ్యమైన విషయం అని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ప్రతి మనిషి ఆరోగ్యానికి యోగా ప్రధాన పాత్ర వహిస్తుందని పేర్కొన్నారు. అలాగే యోగా అనేది కేవలం శరీర విన్యాసాల సమూహారమే కాదని అది ప్రతి మనిషి జీవనశైలికి మెరుగుపరిచే విధానమని అన్నారు.యోగా ను మన జీవితంలో భాగం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.తద్వారా ఆరోగ్యమైన జీవితాన్ని తీర్చి దిద్దుకొనుటకు అవకాశం ఉంటుందన్నారు.2025 - యోగాంధ్ర ప్రాముఖ్యతపై గత మే నెల 21 నుండి ఈనెల జూన్ వరకు రాష్ట్రవ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. జిల్లాలో కూడా అనేక ఆధ్యాత్మిక,పర్యాటక ప్రాంతాలలో కూడా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా కూడా ప్రభుత్వం నిర్దేశించిన విధంగా వివిధ మండల లలో గ్రామాలలో యోగా ఆవశ్యకతపై ప్రజలను చైతన్యం చేసే దిశగా ప్రజలు, ప్రజాప్రతినిధులు,విద్యార్థులు, మహిళలు స్వచ్ఛంద సేవా సంస్థలు,ఉద్యోగులు,ఉపాధ్యాయులు సమాజంలోని అన్ని వర్గాల ను ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేస్తూ అవసరమైన మేరకు కార్యక్రమాలు రూపొందించుకొని వాటిని అమలు చేస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు.యోగాతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చునని ప్రతి ఒక్కరు గుర్తించుకోవాలని జాయింట్ కలెక్టర్ సూచించారు.ఈనెల 21న విశాఖపట్నంలో జరగనున్న అంతర్జాతీయ యోగ దినోత్సవం విజయవంతం చేయాలని ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా కూడా ఆ రోజున జరిగే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జాయింట్ కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ నరసయ్య,జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివ రంగ ప్రసాద్,పుర ప్రజలు,యోగా ఔత్సాహికులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని జాయింట్ కలెక్టర్ తో కలిసి యోగాసనాలు చేశారు. నిష్ణాతులైన యోగా శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ న్యాయవాది రామరావు గారి అకాలమరణంపై ఎమ్మెల్యే బాలు నాయక్ సంతాపం వ్యక్తం

జనసముద్రం న్యూస్, దేవరకొండ. జూన్ 15:



దేవరకొండపట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది రామరావు అకాలమరణం చెందడం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు దేవరకొండ శాసన సభ్యులు శ్రీ నేనావత్ బాలు నాయక్ న్యాయవాద వృత్తిలో తన సేవలతో ఎంతో మంది ప్రజలకు న్యాయం సాధించేందుకు కృషిచేసిన రామరావు గారు, స్థానికంగా మానవతా దృక్పథంతో ఎంతో మంచి పేరు తెచ్చుకున్నారు. ఆయన ఆకస్మిక మరణ వార్తతో దేవరకొండ ప్రాంతం మౌనంగా మారింది ఈసందర్భంగాఎమ్మెల్యేబాలు నాయక్ హైదరాబాదు నాగోల్ లో రామరావు గారి నివాసానికి వెళ్లి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక మంచి వ్యక్తిని, ప్రజా హితైషిని కోల్పోయామని" పేర్కొన్నారు.రామరావు గారి ఆత్మకు శాంతి కలగాలని, కుటుంబ సభ్యులకు దేవుడు బలాన్ని ప్రసాదించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

ఈ సందర్భంలో ఎమ్మెల్యే తో పాటు సిపిఐ రాష్ట్ర నాయకులు పల్ల వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శిరందాసు లక్ష్మమ్మ కృష్ణయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్, వెంకటయ్య గౌడ్, వనం చంద్రమౌళి, తదితరులు ఉన్నారు.

# సీనియర్ న్యాయవాది వివి రామారావు మృతి బాధాకరం

## -బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

జనసముద్రం న్యూస్ దేవరకొండ. జూన్.15



దేవరకొండ పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది వివి రామారావు మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం హైదరాబాద్ లోని నాగోల్ లో రామారావు మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరంకుటుంబసభ్యులకు ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....

రామారావు గారి అకాల మరణం తీరని లోటు అని ఆయన అన్నారు. రామారావు మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.రామారావు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన ప్రార్థించారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణా రెడ్డి, నాయిని సుదీర్ రెడ్డి, మారం రవీందర్ రెడ్డి,పలువురు పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# మద్దిరెవుల సచివాలయం నందు యోగాంధ్రా కార్యక్రమం



లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూన్ 15

లక్కిరెడ్డిపల్లి మండలం మద్దిలేవుల గ్రామం ఇడిగి పల్లి నందు ఉన్న సచివాలయంలో శనివారం ఉదయం 7.30గంటల నుంచి 8.30 గంటల వరకు యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ రజిని రెడ్డి మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయాన్నే యోగా చేయడం వలన మానసిక ఆనందంతో పాటు శారీరిక దారుఢ్యం ఏర్పడుతుందని ఆరోగ్యంగా ఉండొచ్చని వ్యాధులు రాకుండా చూసుకోవచ్చని ఒకవేళ వ్యాధులు ఉన్న యోగా చేయడం వలన నియంత్రణలో ఉంచుకోవచ్చని తెలియజేశారు అందువలన ప్రతి ఒక్కరూ యోగ చేయడం అలవాటు చేసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది రజనీష్ రెడ్డి,సిరి బాబు, లావణ్య, నందిని, ఫీల్డ్ అసిస్టెంట్ ఆంజనేయులు,అంగన్వాడి టీచర్లు నాగవేణి, లక్ష్మీదేవి, పవన్ కుమారి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి స్టేడియం లో భారీగా కోతుల మందలు

## వాకర్స్ ను భయభ్రాంతులకు గురి చేస్తున్న కోతులను తరలించాలి: మద్దెల దినేష్

జనసముద్రం న్యూస్ : జూన్ 15
( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )



సింగరేణి స్టేడియం లో ఉదయం 06:00 గగంటల నుండి 8:00 గంటల వరకు రోజు కోతులు మందలు మందలుగా రావడంతో స్టేడియంకు వాకింగ్,జీమ్,యోగమరియు ఇతర వ్యాయామాలకు వచ్చే మహిళలు, వృద్దులు మరియు యువతీ యువకులు మీది కోతులు వచ్చి భయబ్రాంతులకు గురి చేస్తున్నాయి కావున రామగుండం నగర పాలక సంస్థ వెంటనే స్పందించి కోతులను స్టేడియం నుండి దూరంగా ఉన్న అడివులలోకి తరలించాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ అధికారులను కోరారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ రామగుండం నగరపాలక సంస్థలోని ఇంజనీరింగ్ విభాగం టెండర్ల ద్వారా ఒక ఏజెన్సీకి కోతుల బెడద తీర్చడానికి 10 లక్షల అంచనా వ్యయంతో టెండర్లు పిలవడంఅభినందనీయంఅని,టెండర్ దక్కించుకున్న ఏజెన్సీబుధ,గురువారాల్లో,శుక్రవారల్లో రామగుండం రైల్వే స్టేషన్ తోపాటు పరిసరాలలోఉన్న కోతులను పట్టి పంజరాలలో బంధించి దూరప్రాంతలైన అడవిలకు వదిలేయడం శుభపరిణామని అన్నరు. అదే విధంగా కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్లలో ఇండ్ల వైపు కోతులు తిరుగుతుంటే ప్రజలు జంకుతున్నారని ముఖ్యంగా 5వ ఇంక్ లైన్ చుట్టు ప్రక్కల డివిజన్ల లో ముఖ్యంగా 33వ డివిజన్ లో ఇండ్ల మీదికి ఇంట్లో ఉన్న చెట్ల పైకి రేకుల మీదికి వచ్చి నాన హంగామా సృష్టిస్తూ కోతులు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు చేస్తున్నాయని కావున కొన్ని రోజులు ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేయాలని అధికారులను దినేష్ డిమాండ్ చేసారు.

# తల్లికి వందనంతో తల్లుల అకౌంట్లో డబ్బులు... ప్రతి అమ్మ ముఖంలో ఆనందం

**- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన తల్లులు...**

**- ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మహిళలు...**

రాయచోటి జనసముద్రం న్యూస్ జూన్ 15



తల్లికి వందనం కార్యక్రమంలో భాగంగా తల్లుల ఖాతాలో డబ్బులు పడడంతో అమ్మలు అందరూ ఆనందంతో ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు కూటమి సర్కార్కు కృతజ్ఞతలు తెలియజేశారు

వైసీపీ ప్రభుత్వం అమ్మఒడి పేరుతో ఒక్క విద్యార్థికి మాత్రమే జమ చేస్తే కుటుంబంలో ఎంతమంది ఉంటే అందరికి తల్లికి వందనం వర్తింపజేసిన కూటమి సర్కార్...

పేదలకు అండగా తల్లికి వందనం... కూటమి ప్రభుత్వం వెంటే మహిళలు అంటున్న టిడిపి మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి బల్లాపురం సుజాత...

తల్లికి వందనం పథకం లో బాగంగా తల్లుల అకౌంట్లో డబ్బులు జమ కావడం తో ప్రతి అమ్మ ముఖంలో ఆనందం వెల్లివేరుస్తుందని టిడిపి జిల్లా మాజీ మహిళా ప్రధాన కార్యదర్శి బల్లాపురం సుజాత ,నసీబ్ జాన్ ,రమ్య, అంజలి తెలిపారు. నేడు రాయచోటిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బల్లాపురం సుజాత ఆద్వర్యం లో తల్లులు సీఎం చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలభిషేకం చేశారు.

ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ

వైసీపీ ప్రభుత్వం అమ్మఒడి పేరుతో ఒక్క విద్యార్థికి మాత్రమే జమ చేస్తే కుటుంబంలో ఎంతమంది ఉంటే అందరికి తల్లికి వందనం వర్తింపజేసిన ఘనత కూటమి సర్కార్ కు మాత్రమె దక్కుతుందని అన్నారు. కూటమి ప్రభుత్వం పేదలకు అండగా నిలవడం తో పాటు మహిళల సంక్షేమానికి అధిక ప్రాదాన్యతిస్తుందని తెలుగు మహిళ విభాగం నేతలు పేర్కొన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి వారి కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వం అందరి పిల్లలకు తల్లికి వందనమిచ్చిన మాజీ సీఎం జగన్ ప్రభుత్వాన్ని విమర్శించడం సిగ్గుచేటని వారు పేర్కొన్నారు. మహిళలకు పెద్ద పీట వేసిన కూటమి ప్రభుత్వానికే మా మహిళల మద్దతూ అని వారు పేర్కొన్నారు. వీరితో పాటు కార్యక్రమంలో తల్లికి వందనం నిధులు పడిన తల్లులూ వారి పిల్లలు పాల్గొన్నారు.

# రక్తం కొరత లేని నవసమాజ నిర్మాణంలో యువత రక్తదానం చేసి కీలక పాత్ర పోషించాలి







కదిరి,జనసముద్రం న్యూస్, జూన్ 15:

ప్రపంచ రక్తదాత దినోత్సవం సందర్భంగా వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో కదిరి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన అఖిల భారత చిరంజీవి యువత మరియు రాష్ట్ర రామ్ చరణ్ యువశక్తి టీమ్ సభ్యులు మరియు రెడ్ ప్లస్,శ్రీ ఖాద్రీ లక్ష్మీ నృసింహ సేవా సమితి,కెక్ సంస్థ,ఫ్రెండ్స్ టు సపోర్ట్ టీం సభ్యులు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక శాసన సభ్యులు కందికుంట వెంకటప్రసాద్,మరియు రెవెన్యూ డివిషనల్ ఆఫీసర్ వి వి ఎన్ శర్మ,మునిసిపల్ కమిషనర్ పాల్గొని వివిధ స్వచ్ఛంద సంస్థల తరపున అత్యధిక సార్లు రక్తదానం చేసిన రక్త దాతలకు,ఆర్గనైజర్లకు ప్రశాంత పత్రాలను అందించి అభినందించారు.అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేస్తున్న ప్రతి ఒక్క రక్తదాతకు పేరు పేరునా హృదయ అభినందనలు.

రక్తం కొరత లేని నవ సమాజ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించే విధంగా రక్తదానం చెయ్యడానికి ముందుకు రావాలని స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆకాంక్షించారు.

# రక్తదానంతో విలువైన ప్రాణాలను కాపాడాలి

## బివిజీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ సంపత్ కుమార్ అధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు

జనసముద్రం న్యూస్ ప్రతినిధి
తాండూరు (జూన్ 15)





బివీజీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు,బాలాజీ హాస్పిటల్ అధినేత డాక్టర్ సంపత్ కుమార్ ఇచ్చిన పిలుపు మెరకు మ%శీ%చి స్పందన లబించింది.ప్రపంచ రక్తధాత దినోత్సవాన్ని పురస్కరించుకొని తాండూరు బివీజీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ సంపత్ కుమార్ అధ్వర్యంలో మెగా రక్తదానం శిబిరాన్ని నిర్వహించారు. జిల్లా ఆసుపత్రి కేంద్ర బృందం శిబిరంలో సేవలందించారు.

సంపత్కుమార్పిలుపుమేరకురాజకీయ నాయకులు, స్వచ్ఛందసంఘాలు,యువకులు,మహిళలురక్తదానం చేసారు.

దాదాపు 60 మంది రక్తదానం చేసారు.రక్తదానం చెయ్యడం వల్ల ఒకరి ప్రాణాలు నిలబెట్టిన వా ఆరవుతామని డాక్టర్ సంపత్ కుమార్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సునీతసంపత్,సీనియర్నాయకులుపట్లోళ్లనర్సిములు ,మాజీ కౌన్సిలర్లు శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్, యూత్కాంగ్రెస్నాయకులుకావలి సంతోష్, శ్రీకాంత్ రెడ్డి, హాస్పిటల్ సిబ్బంది మంజుల,శ్రీనివాస్, బీరప్ప ,శ్రీకాంత్, ప్రవీణ్ తదితరులుపాల్గొన్నారు.

జనసముద్రం
ప్రతి అక్షరం జనం కోసం
ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ
తాజా వార్తలకోసం మా వెబ్సైట్ మరియు యూట్యూబ్ ఛానల్ను సందర్శించండి మరియు సబ్స్క్రైబ్ చేసుకోండి
94941 84136
fb/janasamudram
www.janasamudram.com
www.epaper.janasamudram.com
youtube / janasamudram.com

# ద్విచక్ర వాహనాల దొంగను అరెస్ట్ జిల్లా పోలీసులు






(జనసముద్రం న్యూస్. జిల్లా స్టాఫ్ రిపోర్టర్ )

3 ద్విచక్ర వాహనాలు, వెండి ఆభరణాలు స్వాదీనం ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న రూరల్ మండలం తాటిపల్లి, ప్రస్తుత నివాసం జగిత్యాలకు చెందిన వడ్లూరి నాగరాజును అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్టు టౌన్ సిఐ కరుణాకర్ తెలిపారు

ఇతని వద్దనుండి 3 ద్విచక్ర వాహనాలు, ఇటీవల మడేలేశ్వరస్వామిదేవస్థానంలోదొంగిలించిన10గ్రాముల వెండి స్వాదీనం చేసుకున్నట్టు సిఐ వివరించారు.

# అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రాణదాత కటుకం గణేష్ కు ఘన సన్మానం.






( జనసముద్రం న్యూస్. జూన్ 15: )

జగిత్యాల జిల్లా మెటుపల్లి పట్టణంలో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, ప్రాణదాత కటుకం గణేష్ ను ఆత్మీయంగా ఘన సన్మానం చేశారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెటుపల్లి ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ గంగాసాగర్ హాజరయ్యారు.

సందర్భంగా డాక్టర్ గంగాసాగర్ మాట్లాడుతూ గతకొన్ని సంవత్సరాల నుండి కోరుట్ల చుట్టుపక్కల గ్రామాలలో ఎవరికి అవసరం ఉన్న అత్యవసర సమయంలో రక్తాన్ని అందించడంలో ముందంజలో ఉన్న కటుకం గణేష్ ధన్యజీవి అని ఆయన అభినందించారు.

కటుకం గణేష్ కోరుట్ల ప్రాంతానికే కాకుండా తెలంగాణ రాష్ట్రాన్నికే దిక్సూచిగా మారడం సంతోషదాయకమని ఆయన అభివర్ణించారు.

కోరుట్ల పట్టణంలో 2007 సంవత్సరంలో రక్తదాన ఉద్యమం ప్రారంభించి, నేటికీ 18 సంవత్సరాలలో 4250 మంది రక్తదాతలతో రక్తాన్ని ఇప్పించిన కటుకం గణేష్ గొప్ప వ్యక్తి అని ఆయన కొనియాడారు.

ఒకప్పుడు రక్తం దొరకక ఎంతోమంది ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయని, ఇప్పుడు గత 18 సంవత్సరాల నుండి సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, ప్రాణదాత కటుకం గణేష్ రక్తదానం ఉద్యమాన్ని ప్రారంభించిన నుండి కోరుట్ల ప్రాంతంలోనే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాలలో రక్తదానానికి కొదవ లేకుండా చూస్తున్న వ్యక్తి కటుకం గణేష్ అని ఆయన ప్రశంసించారు.

ముందు భవిష్యత్తులో మరెంతో మందికి రక్తాన్ని అందించి, ప్రాణాలను కాపాడి ఇలాంటి మరెన్నో కార్యక్రమాలను చేపట్టి ఇంకా మునుముందు మెరుగైన సేవలు అందిస్తూ, మరికొంతమంది రక్తదాతలను తయారు చేయాలని ఆయన కోరారు.

కార్యక్రమంలో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు పుల్ల శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ రవీందర్, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ పైపులైన్ పనుల పనితీరు పై ప్రజల ఆవేదన





( జనసముద్రం న్యూస్. జూన్ 15: ),మొచ్చెల్ల గ్రామం

మోచెల్ల గ్రామానికి చెందిన ప్రజలు మిషన్ భగీరథ ద్వారాశుద్ధమైననీటినిఅందించాల్సినపైపులైన్ సక్రమంగా అమలుకావడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ఎంఎస్ పైపులు సరిగా అమర్చకపోవడం, పైపులైన్లు పాడైపోవడం, అలాగే కొన్ని ప్రాంతాల్లో పైపులుమొత్తంలేకపోవడంవల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

విషయం లోతుగా పరిశీలిస్తే, సదునగర్ ప్రాంతంలో కేవలం ఒకే పైపు అమర్చబడగా, ఇతర ప్రాంతాలు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయని తెలుస్తోంది. ప్రజలు చెప్తున్న ప్రకారం, "అధికారులు పరిశీలించకుండా పైపులైన్ పనులు పూర్తయ్యాయని నివేదికలు తయారు చేస్తున్నారు. నిజంగా పనులు పూర్తవ్వలేదు. పైపులు చెడిపోయాయి. ఎక్కడా నీటి సరఫరా లేదు."

పైగా కొన్ని చోట్ల మౌలిక సదుపాయాలు లేక, ఎవరైనా పాలిపోయిన ఆవులు ఉంటే ప్రజలు ఎలా నీరు తాగాలి అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. పైగా అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజలు దినసరి అవసరాలకు నీరు లేక తల్లడిల్లుతున్నారు.

ప్రజలు అధికారులను వెంటనే స్పందించి, సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు. లేకపోతే తీవ్రస్థాయిలో ఆందోళనలు జరపవలసిన పరిస్థితి ఏర్పడనుంది.




# "లోక్ అదాలత్ లో కేసు రాజీపడితే ఇద్దరూ గెలుస్తారు"

**- మొహమ్మద్ అబ్దుల్ రఫీ జిల్లా ప్రధాన న్యాయమూర్తి**
**-జాతీయ లోక్ అదాలత్ లో లో 2437 కేసుల పరిష్కారం**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జూన్ 15:

మహబూబాబాద్ జిల్లా న్యాయస్థానం ప్రాంగణంలో జరిగిన జాతీయ లోక్ అదాలత్ ప్రారంభ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ మాట్లాడుతూ

కోర్టులో కేసును చివరిదాకా నడిపించుకుంటే ఒక్కరు మాత్రమే గెలుస్తారని, అదే లోక్ అదాలత్ లో కేసులు రాజీచేసుకుంటేఇద్దరూగెలిచినట్లేనని,సామరస్యపూర్వకమైన పరిష్కారాన్ని వేగవంతముగా పొందవచ్చునని ఇరు ఇరుపక్షాలకు ఆమోద యోగ్యమైన తీర్పును ఆశించవచ్చని,మానసికంగా,శారీరకంగాప్రశాంతమైన జీవనాన్ని పొందాలని ఖర్చు మరియు కాలయాపన లేకుండా, అప్పీలు లేని అంతిమ తీర్పును పొందవచ్చని, కావున కక్షిదారులు ఈ సదవకాశాన్నీ ఉపయోగించుకోవాలని జడ్జి చెప్పారు.






ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తితో పాటు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి స్వాతి మురారి, అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ కృష్ణ తేజ్, జిల్లా కోర్టు ప్రభుత్వ న్యాయవాది నగేష్ కుమార్, న్యాయవాదులు, వివిధ సర్కిల్ల సర్కిల్ ఇన్స్పెక్టర్స్, సబ్ ఇన్స్పెక్టర్స్,కోర్ట్కానిస్టేబుల్స్,కోర్ట్సిబ్బంది పాల్గొన్నారు. జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో మొత్తం 2437 కోర్టుకేసులు,5465 పోలీస్ చలాన కేసులు పరిష్కారం అయినట్లు తెలిపారు వీటిలో 15మోటార్ వాహన ప్రమాద కేసుల్లో 59 లక్షల 85 వేల రూపాయల నష్టపరిహారాన్ని బాధితులకు చెల్లించే విధంగా ఆదేశించినైనది. 497 క్రిమినల్ కేసుల్లో నేరాన్ని అంగీకరించిన వారికి 32 లక్షల 88 వేల 400రూపాయల జరిమానా విధించనైనది. 17 సైబర్ నేరాల కేసులు పరిష్కారమవ్వగా వాటిలో 2,62,160 రూపాయలను బాధితులకు తిరిగి ఇచ్చే విధంగాఆదేశించనైనది 53 టెలిఫోన్,సైబర్,మరియు బ్యాంకు, 388222 సంబంధిత కేసులు పరిష్కారం అవ్వగా వాటిలో కక్షిదారులు 13 వేల170 రూపాయలు చెల్లించి రాజీ చేసుకున్నారు.7 సివిల్ కేసులు,4చెక్ బౌన్స్ కేసులు, పరిష్కారం అయినాయి




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram